

బేనిషా.. భేష్

- కొల్లాపూర్ మామిడికి భలే డిమాండ్
- టన్ను మామిడి ధర రూ.60వేల నుంచి లక్ష వరకు..
- రెండు తెలుగు రాష్ట్రాల్లో మంచి గిరాకీ
- ఈ ఏడాది కొనుగోలు కేంద్రం ఊసే లేదు





హైదరాబాద్ ఫ్రూట్ మార్కెట్‌లో కొల్లాపూర్ మామిడి

కొల్లాపూర్, మార్చి 7 : ప్రతీ ఏడాది వేసవి వచ్చిందంటే మామిడిప్రియులకు పండుగే పండుగ. దేశ విదేశాల్లో ఉన్న తెలుగువారితో పాటు ఆయా దేశాల్లో ఉన్న మామిడి ప్రియులు మామిడి రుచులు ఆరగించేందుకు ఇష్టపడు తుంటారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో కొల్లాపూర్ మామిడికి భలే డిమాండ్ ఉంది. దీంతో బహిరంగ మార్కెట్‌లో కొల్లాపూర్ బేనిషా క్రేజ్ వేరు. నాగర్‌కర్నూల్ జిల్లా.. కొల్లాపూర్, అచ్చంపేట, కల్వకుర్తి, నాగర్‌కర్నూల్ నియోజక వర్గాల్లోని 20మండలాల్లో మొత్తం 34,712 ఎకరాల్లో 14,458 మంది రైతులు మామిడి తోటలను సాగు చేస్తున్నారు. ప్రతీ ఏడాది 1,38,848మెట్రిక్ టన్నులు మామిడి జిల్లా నుంచి ఉత్పత్తి అవుతుంది. వంద సంవత్సరాల క్రితం కొల్లాపూర్ సురభి సంస్థానాధీశుల పరిపాలనలో ఈ ప్రాంతంలో మామిడి తోటలకు బీజం పడింది. ఈ నేలలు మామిడి తోటలకు అనువుగా ఉండడంతో రైతులు మామిడి తోటలపై ఆధారపడి తమ జీవనాన్ని కొనసాగిస్తున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా వ్యాప్తంగా మొత్తం 34,712 ఎకరాల్లో మామిడి సాగుచేయగా.. ఒక్క కొల్లాపూర్ నియోజకవర్గంలో అత్యధికంగా 25,236 ఎకరాల్లో మామిడి సాగు చేస్తున్నారు. మామిడి పూత, పిందె దశలో ఉండగా తెగుళ్ల విపరీతంగా ఉన్నాయి. దీంతో మామిడి సాగు చేసిన రైతులు, తోటలను లీజుకు తీసుకున్న వారు తెగుళ్ల నివారణకు సస్యరక్షణ చర్యలు చేపడుతున్నారు.

జిల్లా వ్యాప్తంగా మామిడి కోతలు ప్రారంభం కావడంతో హైదరాబాద్‌కు చెందిన వ్యాపారులు తోటల దగ్గరికే వచ్చి కొనుగోలు చేస్తున్నారు. కొంతమంది రైతులు స్వయంగా హైదరాబాద్ ఫ్రూట్ మార్కెట్‌కు తరలిస్తున్నారు. హైదరాబాద్ ఫ్రూట్ మార్కెట్‌లో ఆంధ్రా నూజివీడు మామిడి కన్న కొల్లాపూర్ మామిడికి డిమాండ్ ఎక్కువగా ఉంది. టన్ను బేనిషా మామిడి ధర రూ.60 వేల నుంచి కాయ సైజును బట్టి లక్ష వరకు పలుకుతోంది. కేజీ రూ.60 నుంచి 100 వరకు ఉంది. ప్రతీ రోజు ఒక్క కొల్లాపూర్ నుంచి 200 నుంచి 500టన్నుల మామిడి హైదరాబాద్ ఫ్రూట్ మార్కెట్‌కు తరలిస్తున్నారు.

తెగుళ్ల నివారణకు ప్రత్యేక చర్యలు..

మామిడి పూత దశలోనే తేనె మంచు, తామర, బూడిద, మసీమంగు తెగుళ్ల సోకడంతో సస్యరక్షణ చర్యలు చేపడుతున్నారు. ఇందులో భాగంగానే మామిడి తోటల్లో పిందెకు ఫ్రూట్ ప్రొటెక్షన్ కవర్ ఏర్పాటు చేసి చెట్లకు మందులు పిచికారి చేస్తున్నారు. దీంతో మామిడికాయ చెడిపోకుండా కాయ సైజ్ పెద్దగా రావడంతోపాటు మంచి కలర్‌తో వస్తుందని రైతులు పేర్కొంటున్నారు.

కొనుగోలు కేంద్రం ఊసేలేదు..

ఉమ్మడి పాలమూరు జిల్లా వ్యాప్తంగా కొల్లాపూర్ నియోజకవర్గంలో మామిడి తోటల సాగు అధికంగా ఉంది. ఈ ప్రాంతంలో మామిడి రైతులు పంటను స్థానికంగానే విక్రయిం చేందుకు కొల్లాపూర్‌లో మామిడి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని రాజకీయ నాయకులు ఇచ్చే హామీ అమలుకు నోచుకోవడం లేదు. రెండు నెలల క్రితం కొల్లాపూర్‌లో మామిడి కొనుగోలు కేంద్రం మంజూరు చేసినట్లు గత పాలకులు ప్రకటించినా కావాల్సిన స్థల సేకరణ చేయకపోవడంతో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించలేకపోయారు. దీంతో హైదరాబాద్ ఫ్రూట్ మార్కెట్‌లో విక్రయించేందుకు వెళ్లిన రైతులు పడిగాపులు కాయాల్సి వస్తోంది. స్థానికంగానే మామిడి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తే కష్టాలు తీరుతాయని, దళారుల బాధలు తప్పుతాయని రైతులు అభిప్రాయపడుతున్నారు.



మామిడి కాయలకు ఫ్రూట్ ప్రొటెక్షన్ కవర్ కట్టిన రైతులు



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ బీఎం సంతోష్

ప్రసాద్‌స్కీం భవనాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- దేశంలో రూ. 6,400 కోట్లతో 53 ప్రాజెక్టులు
- రూ. 38 కోట్ల నిధులతో అలంపూర్‌లో భవన నిర్మాణం
- వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని మోదీ
- కలెక్టరేట్‌లో ఎల్‌ఈడీ స్ర్కీన్‌పై వీక్షించిన కలెక్టర్ బీఎం సంతోష్

గద్వాల న్యూటౌన్, మార్చి 7 : అలంపూర్ జోగుళాంబ బాల బ్రహ్మేశ్వర దేవాలయంలో కేంద్ర ప్రభుత్వం నిర్మించిన ప్రసాద్ స్కీం భవనాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ బీఎం సంతోష్ అన్నారు. స్వదేశీదర్శన్‌లో భాగంగా గురువారం భారత ప్రధాని నరేంద్రమోదీ శ్రీనగర్ నుంచి వర్చువల్‌గా ప్రసాద్‌స్కీం భవనాన్ని ప్రారంభించి జాతికి అంకితం చేశారని తెలిపారు. గద్వాల కలెక్టరేట్‌లో కేంద్రపర్యాటక శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్, అదనపు కలెకర్లు, జిల్లా అధికారులు ప్రసాద్‌స్కీం ప్రారంభాన్ని ఎల్‌ఈడీ స్ర్కీన్ ద్వారా వీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో రూ. 6,400 కోట్లతో నిర్మించిన 53 ప్రసాద్‌స్కీం భవనాలను ప్రారంభించారని తెలిపారు. అలంపూర్ పర్యాటక అభివృద్ధిలో భాగంగా ప్రసాద్‌స్కీం భవనాన్ని రూ.38 కోట్ల నిధులతో నిర్మించారని తెలిపారు. ఈ భవనంలో అన్నదాన సత్రం, ఆధునాతన వంటగది, ఓపెన్ ఎయిర్ థియేటర్, వసతి భవనం, స్నానాల గదులు, దేవాయలం నుంచి పర్యాటకుల వసతి భవనం వరకు సీసీ రోడ్డు, వాహనాల పార్కింగ్ ఇలాంటి ఎన్నో సౌకర్యాలు కల్పించారని తెలిపారు. ఇప్పటివరకు 90శాతం పనులు పూర్తిఅయ్యాయని, మిగితా 10శాతం పనులు పురోగతిలో ఉన్నాయని, వీటిని త్వరగతిన పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అపూర్వచౌహాన్, వెంకటేశ్వర్లు, ఏవో వీరభద్రప్ప, ఆలయ ఈవో పురేందర్, కేంద్ర టూరిజం అధికారి ప్రవీణ్‌కుమార్, చీఫ్ ఇంజనీర్ వెంకటరమణ, జిల్లా అధికారులు ఉన్నారు.

అడవి జంతువు దాడిలో
ఆవుదూడ మృతి

వెల్దండ, మార్చి 7 : నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ మండల కేంద్రానికి చెందిన చిమ్ముల రవి అనే రైతుకు చెందిన ఆవుదూడను బుధవారం రాత్రి అడవిజంతువు దాడిచేసి చంపివేసింది. వ్యవసాయ పొలంలో కట్టివేసి ఉంచిన ఆవుదూడను అడవిజంతువు చంపివేయడంతో రైతు ఆవేదనకు గురయ్యాడు. దూడ విలువ సుమారు 20 వేలు ఉంటుందని బాధితుడు తెలిపాడు.

పెద్దపులి దాడిలో ఆవుదూడకు గాయాలు

మన్ననూర్: నల్లమల అభయారణ్యంలో మేతకోసం వెళ్లిన ఆవుల మందపై పెద్దపులి దాడి చేసిన సంఘటనలో ఓ ఆవు దూడకు తీవ్ర గాయాలయ్యాయి. అమ్రాబాద్ మండలం మన్ననూరు గ్రామంలోని రామావత్ తిరుపతి నాయక్‌కు చెందిన ఆరు నెలల ఆవు దూడ ఆవుల మందతో కలిసి మేత కోసం ఉమామహేశ్వర సమీప అడవిలోకి వెళ్లింది. అడవిలోనే మాటు వేసిన పెద్దపులి ఆవుదూడపై దాడి చేసింది. అప్పటికే పెద్దపులి అక్కడి నుంచి వెళ్లిపోయింది. గమనించిన పశువుల కాపరి ఆవుదూడకు చికిత్స చేయించాడు.

రేవంత్
మరో ఏక్‌నాథ్ షిండే

- కాంగ్రెస్ పార్టీ నేతలలే అలా విమర్శిస్తున్నారు
- ఏక్‌నాథ్ షిండే వస్తే బీజేపీ ఆలోచన చేస్తది
- సంక్రాంతి బసవన్నలుగా కాంగ్రెస్ నేతల తీరు
- మొన్న బడేబాయి అని నిన్న మోదీ- కేడీ అంటావా ?
- బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న డీకే అరుణ

మహబూబ్‌నగర్, మార్చి 7 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): మాటిమాటికి సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని పడగొడతరా అని మాట్లాడుతున్నారని, వారిపై వారికే నమ్మకం లేదని, ఎవరో ఏక్‌నాథ్ షిండే తయారవుతారని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే. అరుణ జోస్యం చెప్పారు. మహబూబ్‌నగర్‌లో గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ నేతలైతే మొన్న ప్రధాని సభలో రేవంత్ స్పీచ్ తర్వాత రేవంత్‌రెడ్డి ఏక్‌నాథ్ షిండే అవుతారని విమర్శిస్తున్నారని, ఒకవేళ ఏక్‌నాథ్ షిండే తయారైవస్తే బీజేపీ ఆలోచన చేస్తదని ఆమె అన్నారు. కాంగ్రెస్ నేతల తీరు సంక్రాంతి బసవన్నల మాదిరిగా ఉన్నదని ఎద్దేవ చేశారు. ఆదిలాబాద్ సభలో మోదీ బడేబాయి అని పాలమూరు సభలో మోదీ కేడీ అంటావా అని ఆమె ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎవరూ దించాల్సిన అవసరంలేదని, రాష్ట్ర ప్రజలే దించుతారని అన్నారు. రేవంత్ లాగే మాజీ సీఎం కేసీఆర్ కూడా అహంకార ధోరణితో ఉంటే ప్రజలు ఫామ్‌హౌజ్‌కు పంపించారని, రేవంత్‌కు కూడా అదేస్థితి వస్తుందని అన్నారు. పాలమూరు- రంగారెడ్డి డిజైన్లు మార్చకపోతే జాతీయ హోదా వచ్చేదని, ఎన్ని డీపీఆర్‌లు ఇచ్చారో ప్రభుత్వానికే తెలియదన్నారు. కాంగ్రెస్ పార్టీకి అంత చిత్తశుద్ధి ఉంటే 2014 విభజన చట్టంలోనే పాలమూరుకు జాతీయ హోదా అంశం ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో 17 సీట్లు గెలిస్తే దేశంలో రాహుల్ ప్రధాని కాలేరని, 12 స్థానాల్లో బీజేపీ గెలవడం ఖాయమన్నారు.

పాలమూరు అభివృద్ధి విషయంలో తనను విమర్శిస్తే ఆకాశంపై ఉమ్మినట్లేనని ఆమె అన్నారు. పాలమూరు జిల్లాకు కల్వకుర్తి, భీమా, నెట్టెంపాడు, పీఆర్‌ఎల్‌ఐ పథకాలు రావడంలో తాను కీలకపాత్ర పోషించానని, లో వోల్టేజీ సమస్య పరిష్కారానికి కృషి చేశానని తెలిపారు. అలాగే కృష్ణా రైల్వేలైన్, డబ్లింగ్, ఎలక్ట్రిఫికేషన్, పాలమూరు యూనివర్సిటీకి 2016లో రూ. 20 కోట్లు, ఇటీవల రూ. 100 కోట్లు మంజూరు చేయించానని అన్నారు. ఇప్పుడు కొన్ని ప్రాంతాలకు సాగునీరు అందుతుందంటే అందులో తన కృషి ఉందని తెలిపారు. ప్రతీ నియోజకవర్గం అభివృద్ధిలో తన పాత్ర ఉందన్నారు. మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూలు ఎంపీ సీట్లను బీజేపీ గెలుచుకోవడం ఖాయమని తెలిపారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర నాయకుడు మిథున్‌రెడ్డి, జిల్లా మహిళా మోర్చ పద్మవేణి, యువ మోర్చ కిరణ్‌రెడ్డి, రాష్ట్ర నాయకురాలు విజయశ్రీ, నాయకులు బుచ్చిరెడ్డి, కృష్ణవర్ధన్‌రెడ్డి, సత్యం, ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్‌యాదవ్ తదితరులు ఉన్నారు.

గద్వాలకు వలసలు

- ఏపీ నుంచి గద్వాల జిల్లాకు భారీగా వలసలు
- నాడు పత్తికి నేడు మిర్చి కోతకు వస్తున్న కూలీలు
- ఊరి చివర్లో గుడారాల్లోనే నివాసం
- వేకువజామునే చంటి పిల్లలతో పొలంబాట
- బడిబాట మరుస్తున్న చిన్నారులు

అలంపూర్ చౌరస్తా, మార్చి 7 : జోగుళాంబ గద్వాల జిల్లా ఉపాధికి ఖిల్లాగా మారింది. గతేడాది వరకు పత్తి అధిక విస్తీర్ణంలో సాగు చేశారు. గతేడాది మిర్చికి అధిక ధర పలకడంతో ఈ ఏడాది మిర్చి సాగు విస్తీర్ణం పెంచేశారు. సుమారు జిల్లా వ్యాప్తంగా 90వేల ఎకరాల్లో మిర్చి సాగు చేశారు. అలంపూర్, ఉండవల్లి మండలాల్లో కుడా మిర్చి సాగు చేయడం విశేషం. ఉండవల్లి మండలంలో తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకం, ఆర్డీఎస్ కెనాల్ ద్వారా వచ్చే సాగునీటి తో నాలుగువేల ఎకరాల విస్తీర్ణంలో మిర్చిసాగు చేశారు. ఇదే మండలంలోని కలుగొట్ల, పుల్లూరు, మెన్నిపాడు, చిన్నపోతులపాడు, పెద్దపోతులపాడు, బొంకూరు గ్రామాల శివారు రైతులు తుంగభద్ర నది నుంచి పైపులైన్లు వేసుకొని మిర్చి సాగు వేశారు. జిల్లాలో మిర్చి సాగు అధికమండంతో కూలీల కొరత ఏర్పడింది. మొన్నటిదాక పత్తి తీసేందుకు వచ్చే కూలీలతో పాటు ఈ ఏడాది కూలీల అవసరం పెరగటంతో ఏపీలోని కర్నూలు జిల్లా నుంచి భారీగా వలస వస్తున్నారు. ముఖ్యంగా ఏపీలోని సి.బెళగల్, గోనెగండ్ల, పోల్‌కల్, గూడూరు, కున్నూరు, పోతిగల్లు, కృష్ణగిరి, మన్నెంగుంట, వెంకటగిరి, గోరంట్ల, గంజిల్లా తదితర ప్రాంతాల నుంచి తెలంగానలోని ఇటిక్యాల, అలంపూర్, ఉండవల్లి, మానవపాడు, వడ్డేపల్లి తదితర మండలాల్లోని పలు గ్రామాలకు వలసబాట పట్టారు. రెండు నెలల క్రితం వందలాది కుటుంబాలు తమ చంటిపిల్లలతో సహా వచ్చారు. ఊరు చివర దుస్తులతో, దుప్పట్లతో, టార్పాలీన్‌లతో గుడిసెలు వేసుకొని జీవనం సాగిస్తున్నారు. పంట దిగుబడిని బట్టి ఇంకా నాలుగు వారాల పాటు ఇక్కడే ఉంటామని వలస కూలీలు తెలిపారు. వీరి దిన చర్య ముందురోజే పొలాన్ని చూసుకుని, దిగుబడిని అంచన వేసి, యాజమానితో కూలీ రేట్లు మాట్లడుకోవడం.. మరురుసటి రోజు వేకువ జామునే లేచి చంటిపిల్లలను సంకనేసుకుని పొలంబాట పట్టడం వీరి దినచర్య. తిరిగి రాత్రి ఎనిమిది గంటలకు గుటికి చేరుకుంటారు.



ఉండవల్లి మండలం, కలుగొట్ల గ్రామంలో ఊరి చివరన వలసకూలీలు వేసుకున్న గుడిసెలు

చదువుకు దూరమవుతున్న చిన్నారులు

వలసలతో పిల్లల భవిష్యత్ అంధకారం లోకి వెళ్తోంది. ప్రతీ ఏడాది ఏపీ నుంచి సుమారు రెండువేల కుటుంబాలు గద్వాల జిల్లాకు వలస వస్తున్నాయి. ఇళ్ల వద్ద చూసుకునేవారు చాలా మంది తల్లిదండ్రులు తమ పిల్లలను కూడా తీసుకొస్తున్నారు. ఇలా కుటుంబంలో ఒకరిద్దరు చొప్పున బడికి దూరం అవుతున్నారని తల్లిదండ్రులు వాపోతున్నారు.



గుడిసె వద్ద వంట చేసుకుంటున్న కూలీలు

రూ.30 వేలు మిగులుతాయి



రెండేళ్ల క్రితం నా భర్త చనిపోతే కుటుంబ బాధ్యతలు నెత్తినేసుకుని ఉపాధి కోసం వలస వెళ్తున్నా. ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు. ఆ పిల్లలను వెంట ఏసుకొని ప్రతీ ఏడాది ఉపాధికోసం ఇక్కడికి వస్తున్నా. రెండు, మూడు నెలల పాటు ఇక్కడ పని చేస్తే ఖర్చులు పోను రూ.30వేల దాక మిగులుతాయి.

- నాగమ్మ, కర్నూలు జిల్లా వెంకటగిరి గ్రామం

ఎమ్మెల్సీ బీఆర్‌ఎస్ అభ్యర్థిగా నవీన్‌రెడ్డి

మహబూబ్‌నగర్, మార్చి7: ఎమ్మెల్సీ ఎన్నికలో బీఆర్‌ఎస్ పార్టీ అందరి అంచనాలను తారుమారు చేస్తూ జడ్పీ మాజీ వైస్ చైర్మన్ నవీన్‌కుమార్‌రెడ్డి పేరును ఖరారు చేసింది. ఇప్పటివరకు అయన పేరు ప్రచారంలో లేకున్నా అనూహ్యంగా అయన పేరును పార్టీ అధినేత గురువారం ప్రకటించడం పార్టీలోనే చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ నుంచి మన్నె జీవన్‌రెడ్డి పేరు ప్రకటించడంతో పార్టీలో జోష్ నెలకొన్నది. ఈ సమయంలో బీఆర్‌ఎస్ కూడా అందుకు దీటైన అభ్యర్థిని ప్రకటిస్తుందన్న ప్రచారం సాగింది. మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పేరు ప్రముఖంగా వినిపించింది. దాదాపుగా అయననే పార్టీ బరిలో దింపుతుందని బావించారు. చివరకు నవీన్‌రెడ్డి పేరు ఖరారు చేశారు. ఈయన 2014-19 వరకు ఉమ్మడి పాలమూరు జెడ్పీ వైస్‌చైర్మన్‌గా పనిచేశారు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధిగా పనిచేసినందుకు స్థానిక సమస్యలపై అవగాహన ఉండటం, అర్థిక బలం ఉండటంతో ఆయన పోటీలోకి వచ్చినట్లు తెలుస్తోంది.



నవీన్‌రెడ్డి

రాజ్యాంగం, లౌకికత్వం ప్రమాదంలో ఉంది

- బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్‌ఎస్.ప్రవీణ్‌కుమార్

కొల్లాపూర్, మార్చి 7 : దేశంలో రాజ్యాంగానికి, లౌకికత్వానికి పొంచి ఉన్న ప్రమాదాన్ని దృష్టిలో ఉంచుకునే వచ్చే లోకసభ ఎన్నికల్లో బీఎస్పీ, బీఆర్‌ఎస్‌లు కలిపి పోటీ చేయనున్నాయని బహుజన్ సమాజ్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ ఆర్‌ఎస్.ప్రవీణ్‌కుమార్ తెలిపారు. గురువారం కొల్లాపూర్‌లో ఏర్పాటు చేసిన నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశానికి ఆయన హాజరై విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. బహుజన సాధికారత, రక్షణలే భవిష్యత్తు లక్ష్యంగా రాష్ట్ర ప్రయోజనాలను కాపాడడం కోసమే బీఎస్పీ, బీఆర్‌ఎస్ పార్టీల మధ్య పొత్తు కుదిరిందన్నారు. బీజేపీ పాలనలో లౌకికత్వం ప్రమాదంలో పడిందన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు రహస్య ఒప్పందంతో రాజ్యాంగాన్ని రద్దు చేయాలని కుట్రలు చేస్తున్నాయని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఎస్పీ ఓటమి కొంత నిరుత్సాహపర్చిన పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపు దిశగా పార్టీ శ్రేణులు కృషి చేయాలన్నారు. రాజకీయ పరిస్థితులకనుగుణంగా ఎన్నికల్లో విజయం కోసం పార్టీలు వ్యూహాలను మార్చుకోవడం సర్వసాధారణమన్నారు. ఇప్పుడు అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న పార్టీలన్నీ తమ ప్రస్థానంలో ఇతర పార్టీలతో పొత్తులు పెట్టుకుని ఎదిగినవేనని స్పష్టం చేశారు. ఇతర పార్టీలు కలిసినప్పుడు ఎన్నడూ మాట్లాడని కొందరు స్వార్థ పూరితంగా బీఎస్పీ, బీఆర్‌ఎస్ కూటమిని నిందించడం హాస్యాస్పదమన్నారు. కూటమిగా ఏర్పడడం సరైందో కాదో చరిత్రనే సమాధానం చెబుతుందన్నారు. జన్వాడలో ప్రార్థన మందిరంపై దాడి జరిగితే ముఖ్యమంత్రి స్పందించలేదని విమర్శించారు.



మాట్లాడుతున్న బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్‌ఎస్.ప్రవీణ్‌కుమార్

మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యల వెనుక ముఖ్యమంత్రి హస్తం

మంత్రి కొండా సురేఖ తనను గుండా అంటూ బీఎస్పీని అసాంఘిక శక్తుల మురాగా అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ తీవ్రంగా ఖండించారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యక్షంగా మాట్లాడకుండా మంత్రులతో తనపై తప్పుడు ఆరోపణలు చేయిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో మతపరమైన స్వేచ్ఛలేకుండా పోతుందన్న అయన మునుపెన్నడూ లేని విధంగా బహుజన వర్గాలపై దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు.

ముఖ్యమంత్రి నిర్లక్ష్యంతోనే గురుకులాల్లో ఖాళీలు

గురుకుల ఉద్యోగాల భర్తీలో రీలింకిష్‌మెంట్, డిసెండింగ్ ఆర్డర్ విధానంలో ఉద్యోగాలు భర్తీ చేయకపోవడం వల్లే సుమారు 3వేల పోస్టులు బ్యాక్‌లాగ్‌గా మిగులుతున్నాయన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి తాను చేసిన ఎక్స్ (ట్విట్టర్) స్పందించారే తప్ప కిందిస్థాయి అధికారులకు ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని తెలిపారు. ప్రభుత్వం ఉద్యోగాలను డిసెండింగ్ ఆర్డర్‌లో భర్తీ చేయకుండా 3వేల మంది నిరుద్యోగుల నోట్లో మట్టి కొట్టిందని ఆరోపించారు. ఉద్యోగ నియామకాల్లో మహిళలకు సమాంతర రిజర్వేషన్లు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. రాష్ట్ర నాయకులు కందికంటి విజయ్‌కుమార్, రాష్ట్ర మైనార్టీ సెల్ మౌలానా షఫీ, పార్లమెంట్ ఇన్‌చార్జి కేశవులు, నాగర్‌కర్నూల్ జిల్లా ఇన్‌చార్జి కారంగి బ్రహ్మయ్య, అంతటి నాగన్న, జిల్లా అధ్యక్షుడు పృథ్వీరాజ్, జిల్లా నాయకులు కేశపాక వెంకటేశ్, కాటం విష్ణుతేజ, అసెంబ్లీ ప్రెసిడెంట్ సుధాకర్, ప్రధాన కార్యదర్శి ప్రకాశ్, అసెంబ్లీ నాయకులు దాసు, విష్ణు, మండలాల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

అంతర్రాష్ట్ర చెక్ పోస్టుకు స్థల పరిశీలన



అంతర్రాష్ట్ర చెక్ పోస్టు స్థలాలను పరిశీలిస్తున్న ఇరు రాష్ట్రాల కలెక్టర్లు, ఎస్పీలు

నారాయణపేట, మార్చి 7: పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా గురువారం కలెక్టర్ శ్రీహర్ష, ఎస్పీ యోగేష్ గౌతమ్‌లు కర్ణాటక రాష్ట్రం యాద్గీర్ జిల్లా కలెక్టర్ సుశీల, ఎస్పీ సంగీతతో కలిసి అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టులను, వాటికి అనువైన స్థలాలను పరిశీలించారు. ముందుగా ఎక్లాస్‌పూర్ చెక్ పోస్టు వద్దకు వచ్చిన కర్ణాటక కలెక్టర్, ఎస్పీతో కలిసి నారాయణపేట జిల్లా కలెక్టర్, ఎస్పీలు పేట ఎర్రగుట్ట చెక్ పోస్టును పరిశీలించారు. అక్కడి నుంచి జిల్లాల్‌పూర్, కర్ణాటకలోని కడేచూర్, సరిహద్దు చెక్ పోస్టులను పరిశీలించారు. జిల్లాలోని చేగుంట, ఉజ్జెల్లి, కృష్ణ వంతెనను పరిశీలించి చెక్ పోస్టు ఏర్పాటు చేస్తామన్నారు. అక్రమ డబ్బు, మద్యం, బంగారం విలువైన వస్తువుల రవాణ జరుగకుండా తనిఖీలు నిర్వహించాలని ఇరు రాష్ట్ర పోలీస్, రెవెన్యూ, ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు. చెక్ పోస్టుల వద్ద సిబ్బందికి తగిన వసతి సౌకర్యాలు, సీసీ కెమెరాల ఏర్పాటు చేసి రికార్డు అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. వీరి వెట డీఎస్పీలు లింగయ్య, అరుణ్, సీఐలు రాంలాల్, భగవంత్, చంద్రశేఖర్, ఎస్ఐలు ఉన్నారు.

మహాశివరాత్రి శుభాకాంక్షలతో
నేడే బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15

లక్ష్మీకళ - మూసాపేట్ 11.30,2.45,6.25,9.30	ఏషియన్ తారకరామ - కాచిగూడ 11.15,2.15
అర్జున్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30	కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి 11.30,2.45,6.30,9.45	అలంకార్(ప్రతాప్) - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00
సాయిరంగ ఎ/సి - మియాపూర్ 11.00,2.15,6.00,9.15	ఏషియన్ ముకుంద్ - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
వైజయంతి ఎ/సి - నాచారం 11.00,2.00,6.00,9.00	SV సినీస్క్వేర్ ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 9.35,1.00,1.30,4.20,7.15,10.20	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.30,1.40,4.50,8.00,11.10
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.20,1.25,4.40,7.40,7.25,10.25	మంత్రామాల్ - అత్తాపూర్ 10.30,1.40,4.50,8.00,11.10
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.15,12.00,2.45,8.15,11.00	సుధా - శాలిబండ 10.30,1.40,4.50,8.00,11.10
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.30,1.30,4.30,7.40,10.40	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.30,1.40,4.50,8.00,11.10
ఎం.పి మాల్ - కాచిగూడ 10.15,1.40,7.40,10.40	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.40,1.40,4.30,7.40,10.30
జిఎస్ఎమ్ - మదీనగూడ 10.30,1.25,4.30,7.40,10.40	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.40,1.45,4.45,7.40,10.30
నెక్లెస్ సత్వ - కవాడిగూడ 10.30,1.40,4.40,7.40,10.50	ఏషియన్ రాధిక - కాప్రా 10.40,1.30,4.30,7.40,10.30
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.30,1.40,4.40,7.40,10.50	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.40,1.40,4.45,7.30,10.30
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.30,1.30,4.40,7.45,10.50	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.50,1.45,4.45,7.40,10.30
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.10,1.15,1.45,4.20,7.25,10.30,11.00	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.15,9.15
ఆర్.కె. - బంజారాహిల్స్ 11.00,2.00,8.05,11.00	షా షహెన్‌షా - చింతల్ 11.15,6.15,9.15
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.30,1.25,4.30,7.35,10.40	జె.పి.సినిమాస్ - చందానగర్ 10.50,1.45,4.45,7.40,10.30
గలేరియా - పంజాగుట్ట 10.15,1.05,4.10,7.15,10.20	ఏషియన్ సినిమార్ట్ - ఆర్.సి.పురం 10.50,1.45,4.45,7.40,10.30
ఐకాన్ - హైటెక్‌సిటీ 10.30,1.35,4.40,7.45,10.50	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.15,1.20,4.30,7.40,10.50
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 10.30,1.25,4.30,7.35,10.40	మిరాజ్ సినిమాస్ - బాలానగర్ 10.15,1.20,4.30,7.40,10.50
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 10.30,1.25,4.30,7.35,10.40	మిరాజ్ సినిమాస్ - చందానగర్ 10.15,1.20,4.30,7.40,10.50
ప్రెస్టన్ మాల్ - గచ్చిబౌలి 10.30,1.35,4.40,7.45,10.50	లక్ష్మీనరసింహ - మియాపూర్ 10.40,1.50,8.00,11.00
ఆట్రియమ్ - గచ్చిబౌలి 10.30,1.35,4.40,7.45,10.50	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.40,1.50,8.00,11.00
ఎస్2 నోము - మల్లాపూర్ 10.30,1.35,4.40,7.45,10.50	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.20,1.15,4.40,7.45,10.45
మూవీటైమ్ - అమీర్‌పేట 11.00,4.30,7.00,10.00	టివోలి - సికింద్రాబాద్ 11.00,4.40,10.40
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 9.30,12.00,5.30,8.00,10.55	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.00,1.40,7.30
హైపుమాల్ - సనత్‌నగర్ 10.15,1.00,7.00	మూవీమ్యాక్స్ - మౌలాలి 9.30,12.30,3.30,6.30,9.30
మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.30,1.40,4.50,8.00,11.10	

ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30	శ్రీ సాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00	శ్రీ ప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ 6.30,9.30	జ్యోతి 70 ఎ/సి - ఆర్‌సిపురం 11.00,2.00,6.00,9.00	స్వప్న 70ఎంఎం - కాటేదాన్ 11.15,6.15,9.00
రామకృష్ణ 70ఎంఎం ఎ/సి - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.15	మహాలక్ష్మి 70 - కొత్తపేట 11.00,2.00,6.00,9.00	శ్రీరమణ 70ఎంఎం - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30	లక్ష్మి - కర్మన్‌ఘాట్ 6.15,9.30	శ్రీకృష్ణ 70ఎంఎం - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00	శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.15,6.00,9.15	శివరంజని 70ఎంఎం - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
తాళ్కూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00	BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.15,6.00,9.15	లక్ష్మీ క.మం 70 ఎ/సి - అల్వాల్ 11.00,2.00,6.00,9.00
సుష్మ 70 ఎ/సి - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00	విజేత 70 ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00	గణేష్ 70 ఎ/సి - శంషాబాద్ 11.15,2.15,6.00,9.00
భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00	సూపర్ 70 ఎ/సి - బాలాపూర్ 11.15,2.15,6.15,9.15	వెంకటసాయి ఎ/సి - కీసర 11.00,2.00,6.00,9.00
శివశక్తి 70 ఎంఎం - కాప్రా 11.00,2.00,6.00,9.00	సంతోష్ 70 ఎ/సి - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00	వెంకటేశ్వర 70 - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00
శ్రీదేవి 70 - చిలకలగూడ 11.00,2.30,6.00,9.30	శ్రీ సాయిపూజా 70 ఎ/సి - సూరారం 11.00,2.00,6.00,9.00	

వరంగల్
జెమిని 70 - వరంగల్
వెంకట్రామ - వరంగల్
ఎస్2 - వరంగల్
శ్రీదేవి - హన్మకొండ
అశోక - హన్మకొండ
ముకుంద్ - మహబూబాబాద్
స్వర్ణ క.మం. - జనగాం

జగదాంబ - వెంకటాపురం
లక్ష్మి 70ఎంఎం - కల్లూరు
కరీంనగర్
మమత - కరీంనగర్
ప్రతిమ - కరీంనగర్
శ్రీనివాస - కరీంనగర్
ఊర్వశి 70 - గోదావరిఖని
శ్రీరాము 70 - జగిత్యాల
నటరాజ్ - సిరిసిల్ల

శ్రీనివాస - మహబూబ్‌నగర్
సాయిబాబా - షాద్‌నగర్
వెంకటేశ్వర - వనపర్తి
మల్టీప్లెక్స్ 70 - గద్వాల్
మనోహర్ - నారాయణపేట్
సత్యలక్ష్మి 70 - అచ్చంపేట్
రవి ఎ/సి - నాగర్‌కర్నూలు
శ్రీదేవి ఎ/సి - కొత్తకోట
అశోక ఎ/సి - కల్వకుర్తి

లక్ష్మి - యాదగిరిగుట్ట
తార సినిమా - మోత్కూర్
ఆదిలాబాద్
నటరాజ్ - ఆదిలాబాద్
జెమిని - మంచిర్యాల
శ్రీనివాస 70 - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
రామకృష్ణ - బెల్లంపల్లి

మెదక్ **నల్గొండ** **రంగారెడ్డి** **రాయచూర్** **ఖమ్మం** **నిజామాబాద్** **మహబూబ్‌నగర్**

మహాశివరాత్రి శుభాకాంక్షలతో
ఈనెల 15న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	PVR ప్రెస్టన్‌మాల్ - గచ్చిబౌలి	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	హైపుమాల్ - సనత్‌నగర్
AMB ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	PVR ఆట్రియమ్ - గచ్చిబౌలి	మంత్రామాల్ - అత్తాపూర్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి	టివోలి - సికింద్రాబాద్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	PVR ఎస్2 నోము - మల్లాపూర్	సుధా - శాలిబండ	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	మిరాజ్ సినిమాస్ - బాలానగర్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	INOX ఎం.పి మాల్ - కాచిగూడ	ఏసియన్ సత్యం - అమీర్‌పేట్	మిరాజ్ సినిమాస్ - చందానగర్	షా షహెన్‌షా - చింతల్
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	INOX జిఎస్ఎమ్ - మదీనగూడ	ఏసియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	లక్ష్మీనరసింహ - మియాపూర్	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
PVR గలేరియా - పంజాగుట్ట	INOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ	సినీ ప్లానెట్ - కొంపల్లి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి	మూవీమ్యాక్స్ - మౌలాలి
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి	జె.పి.సినిమాస్ - చందానగర్
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మంజీరామాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ రాధిక - కాప్రా	మూవీటైమ్ - అమీర్‌పేట	మరియు
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్			ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి	మీ అభిమాన థియేటర్లలో

మహాశివరాత్రి శుభాకాంక్షలతో
రేపే బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ 11.00,2.00

PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.00am
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.45am
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 11.00am
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 11.00am
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.45am
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.30am

తిరందాజ్ 70 - కరీంనగర్ | శ్రీనివాస 70 - నర్సాపూర్ | భవాని 70 - కొత్తకోట | రంగ 70 - వనపర్తి | భువనేశ్వరి 70 - ఐజా
ఎస్2 - వరంగల్ | శ్రీనివాస - కరీంనగర్ | వేణుమాల్ - నిజామాబాద్ | తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీదేవి - హన్మకొండ | గీతా - నిజామాబాద్ | సినిమాస్ - ఆర్మూర్ | తిరుమల 70 - సూర్యాపేట

మహాశివరాత్రి శుభాకాంక్షలతో
నేడే బ్రహ్మాండమైన విడుదల



సప్తగిరి 70ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00

ఎ.ఎం.బి.సినిమాస్ - గచ్చిబౌలి 10.30am	మంజీరామాల్ - కూకట్‌పల్లి 12.00pm
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.15pm	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 1.50pm
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 4.45pm	మంత్రామాల్ - అత్తాపూర్ 1.45pm
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 1.25pm	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 2.50pm
గలేరియా - పంజాగుట్ట 4.35pm	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.15pm
పివిఆర్ - ఎర్రమంజిల్ 7.50pm	సినీ ప్లానెట్ - కొంపల్లి 1.15pm
పివిఆర్ - ముసారాంబాగ్ 7.50pm	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 7.30pm
ఆట్రియమ్ - గచ్చిబౌలి 11.00am	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 1.15pm
ఎస్2 నోము - మల్లాపూర్ 1.15pm	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.30pm
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 1.20pm	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.15pm
ఎం.పి మాల్ - కాచిగూడ 1.00pm	సినిమాస్ - బాలానగర్ 7.30pm
జిఎస్ఎమ్ - మదీనగూడ 4.30pm	సినిమాస్ - చందానగర్ 1.15pm
నెక్లెస్ సత్వ - కవాడిగూడ 11.00am	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 2.30pm
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 4.45pm	జె.పి.సినిమాస్ - చందానగర్ 4.45pm

ఎస్2 - వరంగల్ | శ్రీనివాస - కరీంనగర్ | వేణుమాల్ - నిజామాబాద్ | తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీదేవి - హన్మకొండ | గీతా - నిజామాబాద్ | సినిమాస్ - ఆర్మూర్ | తిరుమల 70 - సూర్యాపేట

మహాశివరాత్రి శుభాకాంక్షలతో
నేడే బ్రహ్మాండమైన విడుదల



ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.20am
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.30pm
PVR సినిమాస్ - ముసారాంబాగ్ 10.55am
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 1.45pm
INOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ 5.00pm
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 2.10pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 11.00am
జె.పి.సినిమాస్ - చందానగర్ 7.30pm

ఎస్2 70 - వరంగల్	గీతా - నిజామాబాద్	భువనేశ్వరి 70 - ఐజా
శ్రీదేవి - హన్మకొండ	వేణుమాల్ - నిజామాబాద్	శ్రీనివాస 70 - నర్సాపూర్
శ్రీనివాస - కరీంనగర్	సినిమాస్ - ఆర్మూర్	నేషనల్ ఎ/సి - కల్వకుర్తి
తిరందాజ్ 70 - కరీంనగర్	తిరుమల - మహబూబ్‌నగర్ / శ్రీనివాస 70 - జగిత్యాల	అలంకార్ 70 - సూర్యాపేట

మహాశివరాత్రి శుభాకాంక్షలతో
నేడే బ్రహ్మాండమైన విడుదల



PVR ఫోరంమాల్ - కూకట్‌పల్లి 10.55am
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.45am
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.35am
PVR సినిమాస్ - మూసారాంబాగ్ 10.35am
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 11.00am
INOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ 11.30am
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 5.00pm

లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ | మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట

ఎస్2 - వరంగల్ | శ్రీనివాస - కరీంనగర్ | వేణుమాల్ - నిజామాబాద్ | తిరుమల 70ఎంఎం -
శ్రీదేవి - హన్మకొండ | గీతా - నిజామాబాద్ | సినిమాస్ - ఆర్మూర్ | మహబూబ్‌నగర్

మహాశివరాత్రి శుభాకాంక్షలతో
ఈనెల 15న బ్రహ్మాండమైన విడుదల



మహాశివరాత్రి శుభాకాంక్షలతో
నేడే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00am
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

PVR ఫోరంమాల్ - కూకట్‌పల్లి 10.15am	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.40am
PVR సినిమాస్ - ఎర్రమంజిల్ 10.35am	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 4.30pm
INOX జిఎస్ఎమ్ - మదీనాగూడ 10.55am	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.30am
INOX నెక్లెస్ సత్వ - కావాడిగూడ 10.25am	జె.పి.సినిమాస్ - చందానగర్ 1.40pm
ఆర్తి 70ఎంఎం ఎ/సి - సంఘీనగర్ 11.00,2.00,6.00,9.00	శ్రీనివాస టాకీస్ - నర్సాపూర్ 11.00,2.00,6.00,9.00
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్	మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట

మహాశివరాత్రి శుభాకాంక్షలతో
నేడే బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00.2.15.6.00.9.15

మల్లికార్జున 70ఎంఎం - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
మెగా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00,2.15,6.00,9.15
వెంకటరమణపద్మావతి 70 ఎ/సి - కాచిగూడ 11.15,2.30
లక్ష్మీకళ సినీప్రైడ - మూసాపేట్ 11.15,2.15,6.15,9.00
టివోలి 70ఎంఎం - సికింద్రాబాద్ 10.50,1.45,7.45
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.15,4.30,10.40
సినిమాస్ - చందానగర్ 10.00,7.15,10.30
తాళ్కూరి 70 - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00

విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 1.45pm	స్వప్న ఎ/సి - కాటేదాన్ 2.15pm

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.45,2.30,8.20,11.00	ఎం.పి మాల్ - కాచిగూడ 10.20,4.30,7.40,10.40	ఏషియన్ రాధిక - కాప్రా 1.30,7.30
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.05,1.15,4.05,7.15,10.30	జిఎస్ఎమ్ - మదీనగూడ 10.00,1.20,7.40,10.40	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.45,4.30,7.35
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.15,4.55,7.55,11.00	నెక్లెస్ సత్వ - కవాడిగూడ 10.10,4.10,7.30,10.40	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.30,1.30,4.15,7.30
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.00,1.15,4.30,7.45,11.00	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.10,4.00,7.15,10.30	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.00,4.15,10.30
ఆర్.కె. - బంజారాహిల్స్ 10.15,4.30,7.45	మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.15,4.20,7.45,11.00	సినిమాస్ - బాలానగర్ 10.00,4.15,10.30
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.00,1.25,7.40,10.55	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.00,1.15,7.50,11.05	లక్ష్మీనరసింహ - మియాపూర్ 10.15,4.30,7.40
గలేరియా - పంజాగుట్ట 10.05,1.20,7.35,10.50	మంత్రామాల్ - అత్తాపూర్ 10.00,1.15,7.45,11.00	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 1.15,10.15
ఐకాన్ - హైటెక్‌సిటీ 9.50,1.05,7.45,11.00	సుధా - శాలిబండ 10.00,1.40,4.25,10.50	మూవీటైమ్ - అమీర్‌పేట 1.00,5.00,7.00
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 10.10,4.25,7.40,10.55	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.00,1.15,7.45,11.00	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 10.30,4.15,7.15,10.15
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 10.25,1.40,7.45,11.00	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.15,1.10,7.30,10.30	హైపుమాల్ - సనత్‌నగర్ 10.30,4.00,9.30
ప్రెస్టన్‌మాల్ - గచ్చిబౌలి 10.10,4.50,11.05	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.55,1.35,7.30,10.30	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 2.15,9.15
ఆట్రియమ్ - గచ్చిబౌలి 10.00,7.45,11.00	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.30,4.30,10.10	షా షహెన్‌షా - చింతల్ 2.15pm
ఎస్2 నోము - మల్లాపూర్ 10.00,4.15,10.30	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	మూవీమ్యాక్స్ - మౌలాలి 10.30,1.30,4.30,7.30,10.30
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.10,4.20,7.35,10.50		జె.పి.సినిమాస్ - చందానగర్

బీజేపీకి ఓటేస్తే కేంద్రం నుంచి భారీగా నిధులు

» బీజేపీ సీనియర్ నేత బూర నర్సయ్యగౌడ్

హైదరాబాద్, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): రానున్న లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి ఓటేస్తే కేంద్రం నుంచి రాష్ట్రానికి భారీగా నిధులు వస్తాయని బీజేపీ సీనియర్ నేత, మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ అన్నారు. కాంగ్రెస్ ఖాళీ కుండ అని, బీఆర్ఎస్ చిల్లులు పడిన కుండ అని బీజేపీ లంకె బిందెలు అని ఆయన వ్యాఖ్యానించారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో గురువారం బూర నర్సయ్యగౌడ్ విలేకరులతో మాట్లాడారు. ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నాయకులను ఆరు గ్యారంటీలపై నిలదీయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

సంగారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్‌పై వీగిన అవిశ్వాసం

» వేములవాడ వైస్ చైర్మన్ పీఠం కాంగ్రెస్‌కు

» భూపాలపల్లి వైస్‌చైర్మన్ ఎన్నిక ఏకగ్రీవం

సంగారెడ్డి టౌన్, వేములవాడ టౌన్, భూపాలపల్లి, మార్చి7 : సంగారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్, బీఆర్ఎస్‌కు చెందిన బొంగుల విజయలక్ష్మిపై అదే పార్టీకి చెందిన కౌన్సిలర్లు పెట్టిన అవిశ్వాసం వీగిపోయింది. అవిశ్వాసంపై గురువారం ఉదయం, మధ్యాహ్నం నిర్వహించిన సమావేశాలకు కౌన్సిలర్లు ఎవ్వరూ హాజరుకాలేదు. దీంతో అవిశ్వాసం వీగిపోయినట్టు ఆర్డీవో ప్రకటించారు. కాగా, రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ వైస్ చైర్మన్‌గా కాంగ్రెస్ అభ్యర్థి బింగి మహేష్ ఎన్నికయ్యారు. వేములవాడ మున్సిపల్ వైస్ చైర్మన్ మధు రాజేందర్(బీఆర్ఎస్) రాజీనామా చేయడంతో ఖాళీ అయిన పదవిని భర్తీ చేసేందుకు గురువారం ఎన్నిక నిర్వహించారు. ఈ ఎన్నికలో 28 మంది కౌన్సిలర్లు, ఎక్స్ అఫీషియో సభ్యుడు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కలిసి 29 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి బింగి మహేష్‌కు 18 ఓట్లు, బీఆర్ఎస్ అభ్యర్థి మారం కుమార్ 11 ఓట్లు వచ్చాయి. భూపాలపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్‌గా బీఆర్ఎస్‌కు చెందిన గండ్ర హరీశ్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అవిశ్వాస తీర్మానం నేపథ్యంలో వైస్ చైర్మన్ కొత్త హరిబాబు(బీఆర్ఎస్ నేత) డిసెంబరులో పదవికి రాజీనామా చేశారు. ఆ పదవిని భర్తీ చేసేందుకు గురువారం ఎన్నిక నిర్వహించారు. అయితే, నెల రోజులుగా క్యాంపులో ఉన్న బీఆర్ఎస్‌కు చెందిన 16 మంది కౌన్సిలర్లు ఎన్నికకు హాజరయ్యారు. కాంగ్రెస్‌కు చెందిన 13 మంది కౌన్సిలర్లతోపాటు బీజేపీకి చెందిన ఒక్క కౌన్సిలర్ ఈ ఎన్నికకు దూరంగా ఉన్నారు. అయితే, హరీశ్ రెడ్డికి పోటీగా ఎవరూ బరిలోకి దిగకపోవడంతో ఎన్నిక ఏకగ్రీవమైంది.

మోదీకి మోకరిల్లింది ఆ తండ్రీకొడుకులే!

» కేసీఆర్, కేటీఆర్‌పై ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ధ్వజం

హైదరాబాద్, మార్చి7 (ఆంధ్రజ్యోతి): "ప్రధాని మోదీకి మోకరిల్లింది ఆ తండ్రీకొడుకులే. కేటీఆర్‌ను ముఖ్యమంత్రి చేయడానికి సహకరించాలని మోదీని కోరినప్పుడు కేసీఆర్ ఆత్మగౌరవం ఏమైంది? రేవంత్ మొగోడు. ఎంతమంది ఏకమైనా ఆయన్ను ఏం చేయలేరు" అని కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి వాఖ్యానించారు. గాంధీభవన్‌లో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ ఆత్మ గౌరవానికి బ్రాండ్ అంబాసిడర్ రేవంత్ అని స్పష్టం చేశారు. కేసీఆర్ అవినీతిని ప్రోత్సహించిందే బీజేపీ అని, ఆ కమీషన్లలో కేంద్రానికి వాటా ఉందని ఆరోపించారు. అనుమతుల్లేని ప్రాజెక్టులకు కేంద్రం అప్పు ఇచ్చిందంటే వారి మధ్య బంధం ఎలాంటిదో అర్థమవుతుందన్నారు. కాగా, 'రేవంత్.. నువ్వు మగాడివైతే మల్కాజిగిరి ఎంపీగా పోటీ చేయ్' అంటూ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు ఆయన రాజకీయ అవివేకానికి నిదర్శనమని టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి విమర్శించారు. రేవంత్ రెడ్డి మల్కాజిగిరి ఎంపీగా 2019లోనే గెలిచారని, ఇప్పుడు కొడంగల్ ఎమ్మెల్యేగా గెలిచి ముఖ్యమంత్రి కూడా అయ్యారని గుర్తు చేశారు.

15,403 మెగావాట్ల డిమాండ్!

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం పలు చర్యలు చేపడుతోంది. గత ఏడాది మార్చి 6 వరకు 14,856 మెగావాట్ల గరిష్ఠ డిమాండ్ నమోదవగా, ఈ ఏడాది మార్చి 1 నుంచే 15 వేల మెగావాట్లకు పైగా డిమాండ్ ఏర్పడింది. ఈ నెల 6న ఈ సీజన్‌లోనే అత్యధికంగా 15,403 మెగావాట్ల డిమాండ్ నమోదైంది. ఇది గత ఏడాది కంటే 573 మెగావాట్లు అదనం. రాష్ట్రంలో గత ఏడాది 297.89 మిలియన్ యూనిట్లుగా ఉన్న అత్యధిక విద్యుత్తు వినియోగం, బుధవారానికి 298.19 మిలియన్ యూనిట్లతో కొత్త రికార్డును నెలకొల్పింది.

డిమాండ్‌కు తగ్గట్లు సరఫరా

రాష్ట్రంలో విద్యుత్తు డిమాండ్ ఎంత పెరిగినా.. సరఫరా చేయడానికి విద్యుత్తు సంస్థలు సిద్ధంగా ఉన్నాయని ప్రభుత్వం చెబుతోంది. రాష్ట్రంలో గత ఏడాది జనవరిలో సరాసరి విద్యుత్తు వినియోగం 227.42 మిలియన్ యూనిట్లు కాగా, ఈ ఏడాది జనవరిలో 243.12 మిలియన్ యూనిట్లకు పెరిగింది. గత ఏడాది ఫిబ్రవరిలో సరాసరి విద్యుత్తు వినియోగం 263.48 మిలియన్ యూనిట్లు కాగా, ఈ ఏడాది అది 272.86 మిలియన్ యూనిట్లకు చేరింది. గత ఏడాది మార్చి 6 వరకు సరాసరి వినియోగం 291.33 మెగావాట్లు కాగా ఈ ఏడాది అదే సమయానికి 292.66 మిలియన్ యూనిట్లకు చేరింది. విద్యుత్తు లభ్యత పుష్కలంగా ఉండడంతో మరికొద్ది రోజుల్లో వినియోగం 300 మిలియన్ యూనిట్లు దాటే అవకాశం ఉన్నట్లు అంచనా వేస్తున్నారు.

జీహెచ్‌ఎంసీ పరిధిలోనూ..

జీహెచ్‌ఎంసీ పరిధిలో గత ఏడాది మార్చి 6న 59.53 మిలియన్ యూనిట్ల వినియోగం ఉండగా, ఈ ఏడాది 69.31 మిలియన్ యూనిట్ల వినియోగం నమోదైంది. ఈ సీజన్‌లో ఇదే అధికం కావడం విశేషం. జీహెచ్‌ఎంసీ పరిధిలో గత ఏడాది మార్చి 6 నాటికి 2910 మెగావాట్ల గరిష్ఠ డిమాండ్ నమోదవగా ఈ ఏడాది మార్చి 1 నుంచే 3000 మెగావాట్లు దాటుతోంది. ఈ నెల 6న సీజన్లోనే అత్యధికంగా 3335 మెగావాట్ల విద్యుత్తు డిమాండ్ నమోదైంది.



బాంబులు మీ పక్కనే ఉన్నాయ్

నల్లగొండ, ఖమ్మం బాంబులే.. మీ ప్రభుత్వాన్ని ఏమైనా చేస్తాయ్.. జేబులో కత్తెర పెట్టుకునేది దొంగలే

» హామీలు అమలుచేయకుంటే వెంటబడతాం

» మగాడివైతే 17లోగా రుణమాఫీ చేయ్

» కేసీఆర్ ఉంటే నీళ్ల సమస్య వచ్చేదే కాదు

» మేడిగడ్డకు వెంటనే రిపేర్ చేయాలి: కేటీఆర్



కరీంనగర్ రూరల్ మండలం ఇరుకుల్లలో ఎండిన పొలాన్ని పరిశీలిస్తున్న కేటీఆర్, బీఆర్ఎస్ నాయకులు

కరీంనగర్ టౌన్/కరీంనగర్ రూరల్/చొప్పదండి, మార్చి 7: 'మానవ బాంబులు మీ పక్కనే ఉన్నాయ్. కాంగ్రెస్ పార్టీలో బాంబులు, ఎవరో కాదు.. నల్లగొండ బాంబు, ఖమ్మం బాంబు. మీ గవర్నమెంట్ మీద చేసేదంతా వాళ్లే చేస్తరు.. మా వైపు నుంచి ఎలాంటి ప్రమాదం లేదు' అని సీఎం రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గురువారం కరీంనగర్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ కదనభేరి బహిరంగ సభ సన్నాహక సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. "మూడు నెలలుగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్న మాటలు అందరూ గమనిస్తున్నారు. మహబూబ్‌నగర్‌లో నాకేం అర్థం కాలేదు.. ఆ భాషా ప్రయోగం, ఆ ఆవేశంతో ఊగిపోవడం. నోటికొచ్చినట్టు మాట్లాడాడు. ఆ మాటలు వింటే అధికారంలో ఉండి కూడా ఇంత విసుగు ఎందుకో అనిపిస్తోంది. ఇంత ఆగమాగం ఎందుకు అవుతున్నాడో అర్థం కావడం లేదు. ప్రభుత్వాన్ని ఏమైనా చేస్తే మానవ బాంబులైతాం... జేబులో కత్తెర పెట్టుకొని తిరుగుతున్నా.. ఎవరైనా పిచ్చిపిచ్చి పనులు చేస్తే గొంతు కోస్తా.. కడుపుచింపుతా.. అంటున్నాడు. ఒక ముఖ్యమంత్రి మాట్లాడే మాటలా ఇవి..? జేబులో కత్తెర పెట్టుకుని జేబు దొంగలే తిరుగుతారు. రేవంత్‌రెడ్డి ఐదేళ్లు నిక్షేపంగా ఉండాలని, ప్రజలకిచ్చిన 420 హామీలు అమలు చేయాలని కోరుకుంటున్నాం. హామీలు నిలబెట్టుకోకపోతే వెంటబడతాం. మగతనమంటే ఎన్నికల్లో గెలవడం కాదు.. దమ్ముంటే మార్చి 17లోగా రూ.2లక్షల రుణమాఫీ చేసి నిరూపించుకోవాలి. రాష్ట్రంలో సాగు నీరు లేక పంట పొలాలు ఎండిపోతున్నాయి. ఇది కాలం తెచ్చిన కరువు కాదు. కాంగ్రెస్ తెచ్చిన కరువు. మేడిగడ్డకు మరమ్మతు చేయకుండా.. బీఆర్ఎస్, కేసీఆర్‌ను బద్నామ్ చేసేందుకు రేవంత్ ప్రయత్నిస్తున్నారు. కేసీఆర్ అధికారంలో ఉండి ఉంటే నీళ్ల సమస్య వచ్చేదే కాదు. ఈ నెల 12న పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ ఎన్నికల కదనభేరి మోగించడానికి కరీంనగర్ వస్తున్నారు. వేలాదిగా నాయకులు, కార్యకర్తలు సభకు తరలిరావాలి" అని అన్నారు.

సాగుకు కరెంటు అర్ధరాత్రి వస్తోంది..

తెలంగాణలో కరువు కాంగ్రెస్ తెచ్చిందేనని కేటీఆర్ విమర్శించారు. మేడిగడ్డ బ్యారేజ్‌కు యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టి రైతులకు నీరందించాలని డిమాండ్ చేశారు. కరీంనగర్ రూరల్ మండలం ఇరుకుల్లలో ఎండిపోయిన పంట పొలాలను కేటీఆర్ పరిశీలించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక ప్రాంతానికి నీరు అందిస్తూ, మరో ప్రాంతంపై వివక్ష చూపుతోందన్నారు. పెద్దపల్లికి నీరు అందిస్తున్న అధికారులు.. కరీంనగర్ నియోజకవర్గానికి ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఎస్సారెస్పీ నీటిని విడుదల చేసి చివరి ఆయకట్టు వరకు అందించాలని డిమాండ్ చేశారు. రాత్రి 11గంటలకు త్రీఫేజ్ కరెంట్ వస్తుందని రైతులకు అధికారులే మేసేజ్‌లు పంపుతున్నారని, పదేళ్ల తర్వాత రైతులు రాత్రిళ్లు బావుల వద్ద పడుకునే పరిస్థితులు వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం చాకుంటలో ఎండిపోయిన పంటలను పరిశీలించేందుకు కేటీఆర్ వస్తున్నారన్న సమాచారంతో గ్రామ రైతులు రాయపట్నం రహదారిపై ఆందోళనకు దిగారు. గత ఏప్రిల్‌లో అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు ఎకరాకు రూ.10 వేలు ఇస్తామని చెప్పిన కేసీఆర్ హామీ ఏమైందని ప్రశ్నించారు. రైతుల నిరసన నేపథ్యంలో కేటీఆర్ పర్యటన రద్దు చేసుకున్నారు.

నీటి సమస్య తీర్చడం చేతగాక..

హైదరాబాద్: నీటి సమస్య తీర్చడం చేతగాక.. లోటు వర్షపాతం అని సాకులు చెబుతున్నారని కేటీఆర్ ఆరోపించారు. భారత వాతావరణ శాఖ లెక్కల ప్రకారం 2023-24 సంవత్సరానికి గాను రాష్ట్రంలో సాధారణం కంటే 14శాతం ఎక్కువ వర్షపాతం నమోదైందని తెలిపారు. పాలమూరు సభలో సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఎక్స్ వేదిగా ఖండించారు.

మోదీ బడేభాయ్.. రేవంత్ చోటేభాయ్!

» టీడీపీ, కాంగ్రెస్ వల్లే పాలమూరు వెనుకబాటు

» రేవంత్‌రెడ్డి వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలి

» అధికారం ఎవరికీ శాశ్వతం కాదు: హరీశ్‌రావు



నారాయణఖేడ్/సంగారెడ్డి, మార్చి 7(ఆంధ్ర జ్యోతి): "మోదీ బడేభాయ్... రేవంత్‌చోటేభాయ్.. వాళ్లిద్దరూ ఒక్కటే" అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. బీఆర్ఎస్ తెలంగాణ కోసమే పుట్టిందని, పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్ర ప్రయోజనాల కోసం కొట్లాడే పార్టీనే గెలిపించాలని కోరారు. తెలంగాణ ఉద్యమంలో ఎప్పుడూ పాల్గొనని, ఎప్పుడూ జై తెలంగాణ అనని ముఖ్యమంత్రి రేవంత్‌కు రాష్ట్ర ప్రజలపై ప్రేమ ఎలా ఉంటుందని ప్రశ్నించారు. నారాయణఖేడ్‌లో గురువారం నిర్వహించిన బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశంతోపాటు సంగారెడ్డిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హరీశ్ మాట్లాడారు. బీఆర్ఎస్ హయాలో చేపట్టిన పథకాలు, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత చేస్తున్న మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించడం ద్వారా తప్పుడు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నేతల మెడలు వంచాలన్నారు. పాలమూరు వెనుకబాటుకు నాటి టీడీపీ, కాంగ్రెస్ పాలనలే కారణమని విమర్శించారు. రేవంత్‌రెడ్డి తిట్టాల్సివస్తే ముందుగా తన గురువు చంద్రబాబును తిట్టాలని, కాంగ్రెస్ చేసిన మోసాలను నిందించాలని సూచించారు. కేసీఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాతే పెండింగ్ ప్రాజెక్టులను రన్నింగ్ ప్రాజెక్టులుగా మార్చారన్నారు. అలాంటి కేసీఆర్‌ను తిట్టడం అవివేకమని మండిపడ్డారు. ముఖ్యమంత్రి పదే పదే తన ఎత్తు గురించి మాట్లాడతారని, కానీ తాను అలా మాట్లాడి విలువ తగ్గించుకోనని అన్నారు.

స్వేచ్ఛా ప్రపంచంలోకి సాయిబాబ

» నాగ్‌పూర్ జైలు నుంచి విడుదల

» కారాగారంలో నరకం అనుభవించా..

» విడుదల అనంతరం సాయిబాబ



విడుదల తర్వాత భార్య వసంతతో సాయిబాబ

నాగ్‌పూర్, మార్చి 7: మాజీ ప్రొఫెసర్ జీఎన్ సాయిబాబ నాగ్‌పూర్ సెంట్రల్ జైలు నుంచి విడుదలయ్యారు. మావోయిస్టులతో సంబంధాలున్నాయనే కేసులో బాంబే హైకోర్టు రెండ్రోజుల కిందే ఆయనను నిర్దోషిగా తీర్పునిచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఆయన గురువారం జైలు నుంచి విడుదలై స్వేచ్ఛా ప్రపంచంలోకి అడుగుపెట్టారు. జైలు బయట వేచిచూస్తున్న తన కుటుంబ సభ్యులను కలుసుకున్నారు. ఈ సందర్భంగా సాయిబాబ మీడియాతో మాట్లాడుతూ.. 'ఇంత క్రూరమైన జైలు జీవితం అనుభవించి ప్రాణాలతో బయటకు రావడం నిజంగా ఆశ్చర్యంగా ఉంది. వీల్‌చైర్ నుంచి కదల్లేకపోయాను. సొంతంగా కనీసం టాయిలెట్‌కు కూడా వెళ్లలేని పరిస్థితి. జైల్లో నరకం అనుభవించాను' అని ఆవేదన చెందారు. తనపై పెట్టిన కేసును ఓ కల్పిత కేసుగా కొట్టిపారేశారు. 'సాక్ష్యాలు, ఆధారాలు లేకుండా అన్యాయంగా మాపై కేసులు పెట్టారు. ఉన్నత న్యాయస్థానం ఇదే విషయాన్ని చెప్పింది. దాదాపు 10 ఏళ్లు.. నన్ను, మరికొందరిని జైల్లో బందీ చేశారు. ఆ సమయాన్ని తిరిగి ఎవరిస్తారు..?' అని ప్రశ్నించారు. 'నా ఆరోగ్యం చాలా క్షీణించింది. నేను ఇప్పుడు ఎక్కువగా మాట్లాడలేను. వైద్య చికిత్స తర్వాత మీతో అన్ని విషయాలు మాట్లాడుతా..' అని చెప్పారు.

2014లో అరెస్టు

మావోయిస్టులతో సంబంధాలు పెట్టుకొని దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారంటూ సాయిబాబతో పాటు మరో ఐదుగురిని 2014లో మహారాష్ట్ర పోలీసులు అరెస్టు చేశారు. ఆ తర్వాత 2016 వరకు కొంత కాలం బెయిల్‌పైన బయటికొచ్చారు. ఇటు కేసును జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ)కు అప్పగించారు. ఈ నేపథ్యంలోనే 2017 మార్చిలో గడ్చిరోలి సెషన్స్ కోర్టు సాయిబాబతో పాటు నిందితులందరికీ జీవిత ఖైదు విధించింది. దీంతో సాయిబాబ అప్పట్నుంచి నాగ్‌పూర్ జైల్లోనే ఉన్నారు. అయితే సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో ఈ కేసుపై బాంబే హైకోర్టు విచారణ చేపట్టింది. ఈ నేపథ్యంలోనే ఈ నెల 5న నిందితులందరినీ నిర్దోషులుగా ప్రకటిస్తూ తీర్పు వెలువరించింది.

నిందితురాలిని కాదు బాధితురాలిని

» టీవీ సీరియల్‌లా లిక్కర్ కేసు.. చిట్‌చాట్‌లో ఎమ్మెల్సీ కవిత



హైదరాబాద్, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): ఢిల్లీ మద్యం కేసును టీవీ సీరియల్‌లా సాగదీస్తున్నారని, ఆ కేసులో తాను నిందితురాలని కాదని బాధితురాలినని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. జాతీయ పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్ ప్రాంతీయ పార్టీలను బొంద పెట్టాలని చూస్తున్నాయని ఆరోపించారు. కానీ, ప్రాంతీయ పార్టీలను దెబ్బతీయడం అసాధ్యమని స్పష్టం చేశారు. రాజకీయాల్లో సిద్ధాంతాలకు చోటు లేకుండా పోయిందని వాపోయారు. ఎమ్మెల్సీ కవిత ఈ మేరకు మీడియాతో గురువారం చిట్‌చాట్ నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి రేసు గుర్రం కాదని కీలు గుర్రమని ఈ సందర్భంగా ఎద్దేవా చేశారు. మానవ బాంబులవుతాం అంటున్న రేవంత్ రెడ్డి.. కేసీఆర్‌ను నియంత అని మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండి ప్రతిపక్షాలను బెదిరించడం అప్రజాస్వామికమని పేర్కొన్నారు. ప్రభుత్వాన్ని పడగొట్టే ఉద్దేశం తమకు లేదని చెబుతున్నా సరే ముఖ్యమంత్రి తీవ్ర పదజాలంతో కేసీఆర్‌ను దూషించడం తగదన్నారు. రేవంత్ డీఎన్ఏలోనే బీజేపీ ఉందని ఆయన త్వొందర్లోనే ఆ పార్టీతో కలుస్తారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చేది బీజేపీ అని పేర్కొన్నారు. పాలన అనుభవం లేకపోవడం వల్ల ముఖ్యమంత్రి రాష్ట్రంలో కృత్రిక కరువు సృష్టిస్తున్నారని కవిత ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టును, కేసీఆర్‌ను బద్నాం చేయాలనే రాష్ట్రంలో కృత్రిమ కరువు సృష్టించారని అన్నారు. కాగా, మహిళలకు ఉద్యోగావకాశాల్లో జీవో 3 వల్ల జరిగే నష్టంపై శుక్రవారం చేపట్టిన ధర్నాకు పోలీసులు అనుమతి ఇవ్వకపోయినా నిర్వహించి తీరుతామని స్పష్టం చేశారు. అలాగే, తాను పోటీలో ఉన్నా, లేకున్నా.. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ ఎంపీ అర్వింద్ ఎక్కడి నుంచి పోటీ చేసినా అతన్ని ఓడిస్తానని కవిత పేర్కొన్నారు.

భూకేటాయింపు ఒప్పందం, సేల్‌డీడ్ రద్దు సబబే!

» ప్రభుత్వం చేసిన చట్టాన్ని సమర్థించిన హైకోర్టు

» ఐఎంజీ అకాడమీస్ భారత్ ప్రైవేట్ లిమిటెడ్ పిటిషన్ కొట్టివేత

» అత్యంత విలువైన 850 ఎకరాల భూమి రాష్ట్ర ప్రభుత్వానికే!



హైదరాబాద్, మార్చి 7(ఆంధ్రజ్యోతి): ఐఎంజీ అకాడమీస్ భారత్ ప్రైవేట్ లిమిటెడ్‌కు హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చట్టం ద్వారా ఐఎంజీతో కుదుర్చుకున్న ఒప్పందాన్ని, అందుకు సంబంధించిన సేల్‌డీడ్‌ను రద్దు చేయడం సబబేనని హైకోర్టు పేర్కొంది. ఈ మేరకు ఒప్పందాన్ని అమలు చేయాలని, ప్రత్యేక చట్టం ద్వారా ఒప్పందాన్ని, సేల్‌డీడ్‌ను రద్దు చేయడం చెల్లదని పేర్కొంటూ ఐఎంజీ భారత్ దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన కొత్తలోనే అత్యంత విలువైన 850 ఎకరాల భూమి ప్రభుత్వపరం కావడం విశేషం. ఐఎంజీ భారత్ కంపెనీ 2003 ఆగస్టు 5న కంపెనీల చట్టం ప్రకారం ఏర్పాటైంది. 2003లో అప్పటి ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వం పిటిషనర్ కంపెనీని క్రీడాసౌకర్యాల అభివృద్ధి, క్రీడాకారుల శిక్షణలో నైపుణ్యం కలిగిన కంపెనీగా గుర్తించి.. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం గచ్చిబౌలి సర్వే నంబర్ 25లో 400 ఎకరాలు, రంగారెడ్డి జిల్లా సరూర్‌నగర్ మండలం మామిడిపల్లి గ్రామం సర్వే నంబర్ 99 /1 లో 450 ఎకరాలు, హెడ్‌క్వార్టర్స్ నిర్మాణానికి బంజారాహిల్స్ నుంచి శిల్పారామం ప్రధాన రహదారిలో ఒక ఎకరం నుంచి 5 ఎకరాల భూమి కేటాయించేందుకు ఒప్పందం (ఎంవోయూ) చేసుకుంది. రూ.50 వేలకు ఎకరం చొప్పున 400 ఎకరాలను రిజిస్ట్రర్డ్ సేల్‌డీడ్ ద్వారా అప్పగించింది. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం 2006లో ఎంవోయూ, సేల్‌డీడ్ రద్దుకు ఆర్డినెన్స్ 12 ఆఫ్ 2006ను తీసుకొచ్చింది. తర్వాత సదరు ఆర్డినెన్స్ యాక్ట్ 11 ఆఫ్ 2007 ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ప్రాపర్టీ (ప్రివెన్షన్, ప్రొటెక్షన్ అండ్ రిసంప్షన్) చట్టం-2007గా ఆమోదించింది. పిటిషనర్ కంపెనీతో చేసుకున్న ఎంవోయూ, సేల్‌డీడ్, ఇతర రాయితీలను రద్దుచేసింది. కాగా ఈ చట్టం రాజ్యాంగ వ్యతిరేకమని.. దానిని కొట్టేయాలని పిటిషనర్ కంపెనీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌పై చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ అనిల్‌కుమార్ ధర్మాసనం విచారణ చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం తరఫున అడ్వకేట్ జనరల్ ఏ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ.. ఐఎంజీ అకాడమీస్ భారత్ ప్రైవేట్ లిమిటెడ్ అప్పటి రాష్ట్ర ప్రభుత్వాన్ని మోసం చేయడం ద్వారా 850 ఎకరాల భూకేటాయింపునకు సంబంధించిన ఒప్పందం చేసుకుందని పేర్కొన్నారు. రూ. వందల కోట్ల విలువైన భూమిని కేవలం రూ. 3.12 కోట్లకు దక్కించుకుందని ఆరోపించారు. భూకేటాయింపు ఒప్పందం డ్రాఫ్టులను అప్పటి క్యాబినెట్ సబ్‌కమిటీకి సర్క్యులేట్ చేయడం సహా యూత్ అడ్వాన్స్‌మెంట్, టూరిజం, కల్చరల్ డిపార్ట్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ నుంచి ముఖ్యమంత్రి దాకా కేవలం ఒకే ఒక్క రోజులో ఫైల్ క్లియర్ అయిందని పేర్కొన్నారు. 2003 ఆగస్టు 9న ఎంవోయూ జరగ్గా అంతకంటే ఐదురోజుల ముందే ఐఎంజీ అకాడమీస్ భారత్ కంపెనీని ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. భూములను కంపెనీ పేరిట సేల్ డీడ్ ఎగ్జిక్యూట్ చేసేనాటికి రాష్ట్రంలో ఆపద్ధర్మ ప్రభుత్వం ఉందని.. పబ్లిక్ ప్రాపర్టీని కొల్లగొట్టే ఉద్దేశంతోనే కంపెనీ ఏర్పడిందని ఆరోపించారు. ఐఎంజీ వరల్డ్‌వైడ్ కంపెనీలో భాగమైన అమెరికాలోని డెలావేర్ రాష్ట్రానికి చెందిన ఐఎంజీ అకాడమీస్ ఈస్ట్ లిమిటెడ్‌కు 100 శాతం సబ్సిడరీ కంపెనీ అని పేర్కొన్నారని..అమెరికా కంపెనీకి సబ్సిడరీ అని చెప్పడానికి ఎలాంటి ఆధారాలు లేవని తెలిపారు. ఒక్క సేల్ డీడ్, ఎంవోయుయూ రద్దు చేయడానికి చట్టం చేయడం చెల్లదని పిటిషనర్ చెప్పడం సమంజసం కాదని..భూములు, ఒప్పందాలకు సంబంధించి చట్టాలు చేసే అధికారం రాజ్యాంగం రాష్ట్రాలకు కల్పించిందని పేర్కొన్నారు. పిటిషనర్ ఐఎంజీ భారత్ తరఫున సీనియర్ న్యాయవాది వేదుల వెంకటరమణ వాదనలు వినిపిస్తూ.. ఒక ఒప్పందాన్ని, సేల్‌డీడ్‌ను రద్దు చేయడానికి చేసిన చట్టం చెల్లదని.. ఇది సింగిల్‌మెన్ లెజిస్లేషన్ అని.. ఏకవ్యక్తి కోసం చట్టం చేయడం చెల్లదని పేర్కొన్నారు. వాదనలు నమోదు చేసుకున్న ధర్మాసనం.. చట్టం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వానికి రాజ్యాంగం అధికారాలు ఇచ్చిందని పేర్కొంది. ఈ మేరకు ఐఎంజీ భారత్ పిటిషన్‌ను కొట్టేసింది. గతనెలలో తీర్పును రిజర్వు చేసిన ధర్మాసనం.. గురువారం తీర్పు వెలువరించింది.

మహారాష్ట్రలో బీఆర్ఎస్ పోటీ చేస్తుందా? లేదా?

» లోక్‌సభ ఎన్నికల్లో పోటీపై వారంలో స్పష్టత ఇవ్వండి

» బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు మహారాష్ట్ర నేతల లేఖ

హైదరాబాద్, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): లోక్‌సభ ఎన్నికల్లో మహారాష్ట్ర నుంచి బీఆర్ఎస్ పోటీ చేస్తుందా? లేదా? స్పష్టత ఇవ్వాలని ఆ పార్టీ అధినేత కేసీఆర్‌కు అక్కడి నేతలు లేఖ రాశారు. ఈ మేరకు పలువురు బీఆర్ఎస్ నేతలు బుధవారం మహారాష్ట్రలో సమావేశమై చర్చించినట్లు తెలిసింది. అనంతరం బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు వారు లేఖ రాసినట్లు సమాచారం. "మహారాష్ట్ర ప్రజల జీవితాల్లో మార్పు తెస్తాం.. అంటూ మా రాష్ట్రానికి వచ్చి సభలు నిర్వహించారు. మహారాష్ట్రలో స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేద్దామని చెప్పి.. ఆ తర్వాత తక్కువ సమయం ఉందని వెనుకంజ వేశారు. జాతీయ స్థాయిలో పార్టీని బలంగా తీసుకువెళ్తామంటూ ప్రజాసంఘాలు, వివిధ పార్టీలకు చెందిన నేతల్లో ఆశలు పెంచారు. వచ్చిన వారందరినీ పార్టీలో చేర్చుకున్నారు. ఇప్పుడు మా రాష్ట్రంపై కనీసం దృష్టి పెట్టడం లేదు. లోక్‌సభ ఎన్నికల్లో మహారాష్ట్ర నుంచి పోటీ చేసే ఉద్దేశం ఉందా? లేదా? మీ వైఖరేంటో వారం రోజుల్లో మాకు చెప్పండి. ఒక వేళ ఎన్నికల్లో బీఆర్ఎస్ పోటీ చేయబోదంటే.. తాము పార్టీలో కొనసాగాలా? వద్దా? అన్నది నిర్ణయించుకుంటాం" అని ఆ లేఖలో పేర్కొన్నట్లు తెలిసింది.

మహబూబ్‌నగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నవీన్‌రెడ్డి!



షాద్‌నగర్/నందిగామ (ఆంధ్రజ్యోతి): మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా నాగర్‌కుంట నవీన్‌రెడ్డి పేరును బీఆర్ఎస్ అధిష్ఠానం ప్రకటించే అవకాశం ఉన్నట్లు సమాచారం. రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం మొదళ్లగూడ గ్రామానికి చెందిన నవీన్‌రెడ్డికి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో జడ్పీ వైస్ చైర్మన్‌గా పనిచేసిన అనుభవం ఉంది. గత శాసనసభ ఎన్నికలకు ముందు బీఆర్ఎస్ పార్టీలో చేరి ఎమ్మెల్యే అభ్యర్థి అంజయ్య యాదవ్ తరఫున నియోజకవర్గంలో పెద్దఎత్తున ప్రచారం నిర్వహించారు. రాజకీయ అనుభవంతో పాటు, ఆర్థికంగా బలంగా ఉన్నారన్న ఆలోచనతోనే నవీన్‌రెడ్డి పేరును ఖరారు చేయబోతున్నారన్న వార్తలు సోషల్ మీడియాలో గుప్పుమంటున్నాయి.

మా పాఠశాలను అభివృద్ధి చేస్తా

- ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



అమ్రాబాద్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవంలో పాల్గొని మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

అమ్రాబాద్, మార్చి 7 : 'నేను చదువుకున్న పాఠశాలను అభివృద్ధి' చేస్తానని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ తెలిపారు. అమ్రాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవాన్ని గురువారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. తాను కూడా ప్రాథమిక విద్యను ఈ పాఠశాలలోనే పూర్తి చేశానని అన్నారు. ఈ పాఠశాలకు మౌలిక సదుపాయాలు కల్పించి అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తానని హామీ ఇచ్చారు. వెనుకబడిన ఈ ప్రాంతంలో ఉన్నత విద్యా పరంగా అభివృద్ధి పరచడానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహకారం తీసుకొని అమలు చేస్తారని ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ సందర్భంగా స్వయం పరిపాలన దినోత్సవాన్ని కూడా నిర్వహించారు. మండల విద్యాధికారి బాలకిషన్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మండల పరిధిలోని వివిధ ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎలక్టోరల్ బాండ్ల పథకం అపారదర్శకమైనది



ఎస్‌బీఐ ముందు ధర్నా చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

అచ్చంపేటటౌన్, మార్చి 7: ఎలక్టోరల్ బాండ్ల పథకం అపారదర్శకమైనది ఎలక్టోరల్ బాండ్ల ద్వారా తన సందేహాస్పద లావాదేవీలను దాచడానికి మోదీ ప్రభుత్వం మన దేశంలోని అతిపెద్ద బ్యాంకును కవచంగా ఉపయోగించుకుందని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాజేందర్ అన్నారు. ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆదేశానుసారం పట్టణంలోని ఎస్‌బీఐ బ్యాంక్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలక్ట్రోరల్ బాండ్ పథకానికి సంబంధించిన వివరాలను సుప్రీంకోర్టు 2024 మార్చి6 వరకు పూర్తి వివరాలను సమర్పించాలని చెప్పిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బీజేపీ యొక్క విరాళాల వివరాలను సమర్పించకుండా ఇంకా సమయం కోరడాన్ని నిరసిస్తున్నామన్నారు. బీజేపీ, ఎస్‌బీఐ యొక్క చీకటి ఒప్పందాన్ని ఎత్తిచూపుతూ నిరసనలు చేపడుతున్నామన్నారు. పట్టణ అధ్యక్షుడు రఘురాం, కాంగ్రెస్ అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, నాయకులు రామనాథం, వెంకటేష్, నరసయ్య, మల్లేష్, రాజగోపాల్, అశోక్, మహబూబ్‌అలీ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి



కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న ఏఐటీయూసీ నాయకులు, ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు

నాగర్‌కర్నూల్ టౌన్, మార్చి7: జాతీయ ఆరోగ్య మిషన్(ఎన్‌హెచ్‌ఎం)లో పని చేస్తున్న ఉద్యోగులను వెంటనే క్రమబద్ధీకరించి పెండింగ్‌లో ఉన్న వేతనాలను చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్ డిమాండ్ చేశారు. గురువారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఏఐటీయూసీ అనుబంధ ఏఎన్‌ఎంల సంఘం జిల్లా అధ్యక్షురాలు పర్వీన్, నాయకులు హిమబిందు, పద్మ, భాగమ్మ, పార్వతి, రాజేశ్వరి, షాహీన్, ఇందిర, సావిత్రి, సీత తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు



స్వామి వారి గరుడవాహన సేవలో పాల్గొన్న భక్తులు

కల్వకుర్తి, మార్చి 7 : కల్వకుర్తి పట్టణంలోని శ్రీలక్ష్మీపద్మావతి వేంకటేశ్వరస్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలు గురువారం ముగిశాయి. స్వామి వారికి ఉదయం 5గంటల నుంచి పూజా కార్యక్రమాలు కొనసాగాయి. సాయంత్రం స్వామి వారిని గరుడ వాహనంలో ఊరేగింపు నిర్వహించారు. గరుడ వాహన సేవలో ఆలయ నిర్వాహకులు కల్వ మనోహర్, భక్తులు పాల్గొన్నారు.

మంచి ఫలితాలు సాధించాలి

తిమ్మాజిపేట, మార్చి 7 : విద్యార్థులు చక్కగా చదివి భవిష్యత్తులో మంచి ఫలితాలు సాధించాలని నాగర్‌కర్నూల్ రెవెన్యూ డివిజనల్ అధికారి కే.సురేష్ అన్నారు. తిమ్మాజిపేట మండల కేంద్రంలోని జడ్పీహెచ్‌ఎస్‌లో పోలింగ్ బూత్‌లను ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా 9వ తరగతి విద్యార్థులకు విద్యాబోధన చేయడమే కాకుండా ప్రశ్నలు వేసి జవాబులు రాబట్టారు. గణితం, తెలుగు, ఇంగ్లీష్, సైన్స్‌లపై పట్టు సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఇంగ్లీష్‌లో పలు ఆర్టికల్స్‌పై పట్టు సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఇంగ్లీష్‌లో పలు ఆర్టికల్స్‌పై అవగాహన కల్పించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఓటరుగా నమోదు ప్రక్రియ అదేవిధంగా తొలగింపులు చేయడమే కాకుండా ఒకరి పేరిట రెండు ఓట్లు నమోదు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జాబితా సిద్ధం చేయాలని సూచించారు. తహసీల్దార్ జేకే.మోహన్, ఆర్డీవో కార్యాలయం డిప్యూటీ తహసీల్దార్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

10న హజ్ శిక్షణ శిబిరం

నాగర్‌కర్నూల్ టౌన్, మార్చి7: ఈ నెల 10 జిల్లా కేంద్రంలోని రూబీ గార్డెన్‌లో హజ్ యాత్రికులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు హజ్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు షేక్ ఫరీద్ తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని హజ్ సొసైటీ కార్యాలయంలో కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా షేక్ ఫరీద్ మాట్లాడుతూ నిష్ణాతులైన ఇస్లామిక్ ఆధ్యాత్మిక గురువులు, కౌరంపేట మదరసా బాధ్యులు జమా మసీద్ ఖతీబ్ తస్లీం అన్సారీ హజ్ యాత్రలో అవలంబించాల్సిన పద్ధతులను వివరిస్తారని తెలిపారు. జిల్లాలోని నాగర్‌కర్నూల, కొల్లాపూర్, కల్వకుర్తి, అచ్చంపేట ప్రాంతాల నుంచి హజ్ యాత్రకు ఎంపికైన యాత్రికులు ఆదివారం నిర్వహించే శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లా హజ్ సొసైటీ బాధ్యులు మహ్మద్ ఇబ్రహీం, అబ్దుల్ హక్, మహ్మద్ హమీద్, సయ్యద్ తాహేర్, సలీం, ఎండీ.జహంగీర్, హఫీజ్ మోహమ్మద్, మహబూబ్ అలీ, సుల్తాన్ అలీ, ప్రచార కార్యదర్శి నూరుల్ హక్ తదితరులు పాల్గొన్నారు.

'బీసీలకు సముచిత స్థానం కల్పించాలి'

నాగర్‌కర్నూల్ టౌన్, మార్చి 7: తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు సముచిత స్థానం కల్పించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కాళ్ల నిరంజన్ డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో ఆ సంఘం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో 56 శాతం ఉన్న బీసీలకు అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 24 సీట్లు మాత్రమే కేటాయించిందని పేర్కొన్నారు. బీసీ జనాభాను దృష్టిలో పెట్టుకొని మరో ఉపముఖ్యమంత్రి పదవి బీసీలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం మల్లేష్‌గౌడ్, ఉపాధ్యక్షుడు సుధాకర్‌గౌడ్, నాయకులు సదుర్ల తిరుపతయ్య, పబ్బతి శ్రీనివాసులు, నిరంజన్‌యాదవ్, కొత్ర శ్రీనివాసులు, విష్ణు, కాళ్ల చైతన్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటు విలువైనది

- కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్



మాట్లాడుతున్న కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

నాగర్‌కర్నూల్, మార్చి 7 (ఆంధ్రజ్యోతి) : ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైనదని రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో జిల్లాలో మహిళా ఓటర్ల శాతం మరింత పెరగాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాల మైదానంలో మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ఓటర్ల చైతన్య కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన రంగోలి, ముగ్గుల పోటీ కార్యక్రమానికి కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో 84శాతం ఓట్లు పోలయ్యే లక్ష్యాన్ని కలెక్టర్ నిర్దేశించారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో నిష్పక్షపాతంగా ఓటింగ్ ప్రక్రియకు జిల్లా యంత్రాంగం అన్ని పటిష్ఠ చర్యలు తీసుకుంటుందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో జిల్లాలో 83శాతం పోలింగ్ నమోదై రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో నిలిచిందన్నారు. అయితే గత పార్లమెంట్ ఎన్నికల్లో మాత్రం 62శాతానికి దాటలేదని, ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కూడా 83శాతానికి చేరుకునేలా కృషి చేయాలని మహిళా సంఘాలకు కలెక్టర్ పిలుపునిచ్చారు. స్పష్టమైన పారదర్శకమైన ఓటరు జాబితా రూపకల్పనకు కృషి చేశామన్నారు. ఓటు అనేది భవిష్యత్తును నిర్ణయిస్తుందని, ఓటు హక్కును ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్వీప్ రాష్ట్ర స్థాయి నోడల్ అధికారి భవాని శంకర్ మాట్లాడుతూ ఓటు హక్కు అత్యంత పవిత్రమైందని, మహిళలు అధిక సంఖ్యలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతీ ఒక్కరు వినియోగించుకునేలా అవగాహన కార్యక్రమాలను విరివిగా నిర్వహించాలని సూచించారు. రంగోలి ముగ్గుల పోటీల్లో గెలుపొందిన ముగ్గురికి బహుమతులను కలెక్టర్ ప్రదానం చేశారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్వయం సహాయక మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేసి మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. ఓటు హక్కు వినియోగంపై ఓటర్లు ప్రతిజ్ఞ చేశారు. రాష్ట్రస్థాయి స్వీప్ నోడల్ అధికారి భవాని శంకర్, జిల్లా స్థాయి స్వీప్ నోడల్ అధికారి చిన్నఓబులేసు, లీడ్ బ్యాంక్ మేనేజర్ కౌశల్‌కిశోర్‌పాండే, మునిసిపల్ కమీషనర్ నరేష్, మెప్మా మేనేజర్ శ్వేతా, డీపీఎం అరుణాదేవి, మహిళా సంఘాల నాయకులు, మహిళలు పాల్గొన్నారు.


వైభవంగా వాసవీ కన్యకాపరమేశ్వరీ దేవి విగ్రహ ప్రతిష్ఠ



పెద్దకొత్తపల్లిలో వాసవీ కన్యకాపరమేశ్వరిదేవికి పూజలు నిర్వహిస్తున్న ఆర్యవైశ్య సంఘం సభ్యులు

పెద్దకొత్తపల్లి, మార్చి 7 : మండల కేంద్రమైన పెద్దకొత్తపల్లిలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి దేవి శ్రీరామలింగేశ్వరస్వామి విగ్రహాల ప్రతిష్ఠా కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ నెల 5 నుంచి 7వరకు ముక్కుముళ్ల వాసవీ పీఠాధిపతి శ్రీశ్రీధరస్వామి వేద పండితుల వేదమంత్రాలతో శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి శ్రీరామలింగేశ్వరస్వామి విగ్రహాల ప్రతిష్ఠా కార్యక్రమం జరిగింది. ఈ నెల 5న గణపతి పూజ, గోపూజ, అంకురార్పణం, 6న రుద్రహోమం, దేవతామూర్తులకు అభిషేకం, పంచామృతం, పూజాహారతి, 7వ తేదీన శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి దేవి, శ్రీరామలింగేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా భక్తులకు ఆర్యవైశ్య సంఘం సభ్యులు తీర్థప్రసాదాలతోపాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్‌రావు, మాజీ సర్పంచ్‌లు ఆదెర్ల వెంకటేశ్వర్‌రెడ్డి, వి.సత్యం, మాజీ ఎంపీటీసీ దండు నరసింహులు వాసవీ కన్యకాపరమేశ్వరి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు పోల.చంద్రమౌళి, ఉపాధ్యక్షుడు పోల రాజశేఖర్, పోల కిషోర్, సోమిశెట్టి రాజశేఖర్, కార్యదర్శి జనుంపల్లి సాయిప్రకాశ్, కోశాధికారి పోల భాస్కర్, జనుంపల్లి ప్రవీణ్‌కుమార్, సహాయ కార్యదర్శి జనుంపల్లి కరుణాకర్, సభ్యులు చిగుళ్లపల్లి శ్రీనివాసులు, చింత సాయిప్రకాశ్, జనుంపల్లి శంకర్, శ్రీధర్, సత్యనారాయణ, కృష్ణ, యాదగిరి పాల్గొన్నారు.

ఉత్సవాలకు ముస్తాబైన ఉమామహేశ్వర ఆలయం



శివరాత్రి ఉత్సవాలకు ముస్తాబైన ఉమామహేశ్వర ఆలయం

అచ్చంపేట, మార్చి7: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉమామహేశ్వర క్షేత్రం ఉత్సవాలకు సర్వసిద్ధం అయింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లను చేస్తున్నట్లు ఈవో శ్రీనివాస్ రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ దీపాల అలంకరణతో ఆలయాన్ని ముస్తాబు చేశారు. కొండపైకి ఆర్టీసీ నాలుగు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ ప్రసాద్ ఈ సందర్భంగా తెలిపారు. కొండ దిగువన ఉన్న భోగమహేశ్వరం వరకే ప్రైవేటు వాహనాలను అనుమతిస్తున్నట్లు ఈవో తెలిపారు. చిన్నారులచే సంస్కృతిక కార్యక్రమాలతో పాటు అమ్రాబాద్, పదర మండలాలకు చెందిన కోలాట బృందం చేత ప్రత్యేక ప్రదర్శన ఉంటుందన్నారు. శివరాత్రి సందర్భంగా జాగరం చేసే భక్తులు తిలకించేందుకు భజన బృందాల చేత సంకీర్తన ఆలాపనలు తదితర కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

నేడు పార్వతీ పరమేశ్వరుల కల్యాణోత్సవం

అచ్చంపేటటౌన్: మహారాత్రి పర్వదినం పురస్కరించుకొని శుక్రవారం పట్టణంలోని భక్తమార్కండేయ ఆలయంలో పార్వతీ పరమేశ్వరుల కల్యాణ మహోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు వనం పర్వతాలు తెలిపారు. అశ్వవాహనంపై విశేష అలంకరణతో పార్వతిపరమేశ్వరుల ఉత్సవ విగ్రహాలను పురవీధుల వెంట కోలాటాలతో అడుగుల భజన, బాజభజంత్రీలతో అంగరంగ వైభవంగా ఊరేగింపు జరుగుతుందన్నారు. శుక్రవారం రాత్రి ప్రముఖ కూచిపూడి నృత్య కళాకారిణి నృత్య బాలరత్న, కళాసరస్వతి అవార్డు గ్రహీత చిలువేరు సాయిశివాని బృందం హైదరాబాద్ వారిచే నృత్యప్రదర్శన ఉండనున్నట్లు తెలిపారు. రాత్రి పార్వతీ పరమేశ్వరుల కల్యాణ మహోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు.

● ఆలయ విశిష్టత

సహస్రలింగేశ్వర మూల విరాట్‌కు సంబంధించి సుమారు ఆరు అడుగుల మేర ఎత్తుతో పాటు పంచముఖాలు కలిగి ఉండడమే కాక ఒకే మూల విరాట్ విగ్రహంపై 1336సహస్ర చిన్న లింగాలను చెక్కి ఉండడమే ఈ ఆలయ ప్రత్యేకత. గత 8సంవత్సరాలుగా ఆలయంలో ఏటా ప్రత్యేక కార్యక్రమాలను రూపొందిస్తూ గ్రామస్థుల సహకారంతో ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నారు. ఆలయం నందు నూతన ముఖ ద్వారానికి సంబం ధించి గాలిగోపురం నిర్మించేందుకు దాదాపు 50 లక్షలు ఖర్చు చేసి ఆలయ మరమ్మతులు కొనసాగుతున్నాయి. స్వామి వారి కల్యాణం అనంతరం ఉత్సవ విగ్రహాలను గ్రామవీధుల్లో ఊరేగింపు చేయడం జరుగుతుందన్నారు.

నేడు సహస్రలింగేశ్వరుని కల్యాణం

తాడూరు : మండలంలోని మేడిపూర్ గ్రామంలో కృష్ణానదికి ఉప నది అయిన దుందుభీ నది తీర ప్రాంతంలో కొలువుదీరిన సహస్రలింగేశ్వర స్వామి దేవాలయం నెలకొంది. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పార్వతీ పరమేశ్వరుల కల్యాణం అంగ రంగ వైభవంగా నిర్వహించనున్నారు. అనంతరం పాల్గొనే భక్తులకు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.



తాడూరు మండలం మేడిపూర్ గ్రామంలోని సహస్రలింగేశ్వరుని దేవాలయం

నేటి నుంచి ఉత్సవాలు

చారకొండ: మండల కేంద్రంలో నేటినుంచి కనకదుర్గ దేవాలయంలో జరిగే పార్వతీ పరమేశ్వరుల కల్యాణ, రథోత్సవానికి గురువారం ఆలయ భక్త భజన బృందం సభ్యులు దేవాలయాన్ని ముస్తాబు చేసే పనిలో నిమగ్నమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శుక్రవారం ఉదయం 6 గంటలకు ధ్వజారోహణం, అభిషేకాలు, సాయంత్రం 5 గంటలకు పార్వతీ పరమేశ్వరులను మంగలవాయిద్యాలతో ఊరేగింపు, 6:30 గంటలకు స్వామి కల్యాణోత్సవం, రాత్రి చారకొండ భక్త భజన బృందంచే భజన కార్యక్రమాలు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 9న స్వామి వారికి ప్రత్యేక పూజలు, రాత్రికి అమ్మవారికి కుంకుమార్చనలు, 10న తెల్లవారుజామున రథోత్సవం, అన్నదానం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు పాల్గొని స్వామి వారి కల్యాణోత్సవాన్ని కనులార తిలకించి విజయవంతం చేయాలని భక్త భజన బృందం సభ్యులు కోరారు.



కల్యాణోత్సవానికి ముస్తాబవుతున్న కనకదుర్గ దేవాలయం

నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

- అదనపు కలెక్టర్ కుమార్‌దీపక్



యాదిరెడ్డిపల్లిలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని జరుపుకుంటున్న విద్యార్థులను అభినందిస్తున్న అదనపు కలెక్టర్

తాడూరు, మార్చి 7 : జిల్లాలో మన ఊరు మన బడి పథకంలో భాగంగా మరమ్మతులు జరుగుతున్న పాఠశాలల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ కుమార్‌దీపక్ అన్నారు. గురువారం మండలంలోని యాదిరెడ్డిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో మన ఊరు మన బడి పథకంలో భాగంగా కోటి 10 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న భవన నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఊరు మన బడికి సంబంధించి పనులు వేగంగా పూర్తి చేయాల్సిందిగా సంబంధిత కాంట్రాక్టర్లను ఆదేశించారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని జరుపుకోవ డంతో కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను అభినందించారు. స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకోవడం ద్వారా విద్యార్థుల్లో నూతన ఉత్తేజం వెలువడి కొత్త ఆశ లతో ముందుకెళ్లి రానున్న వార్షిక పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించేదిశగా ముందుకెళ్లాల్సిందిగా సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా గౌతమ్, జిల్లా విద్యాధి కారిగా ఫయాజ్, మండల విద్యాధికారిగా రాములు, జీ హెచ్‌ఎంగా రామకృష్ణతోపాటు 33మంది విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని జరుపుకున్నారు. పాఠశాల ప్రధానో పాధ్యాయుడు అర్జున్, కాంప్లెక్స్ జీ హెచ్‌ఎం భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.



ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థులతో సీఐ, ఎస్‌ఐ, పాఠశాల ఉపాధ్యాయులు

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

వెల్దండ : మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో గురువారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి చక్కని ప్రతిభకనబర్చారు. డీఈవోగా కానేష్, ఎంఈవోగా శశాంక్, హెచ్‌ఎంగా ఉమేష్‌లు వ్యవహరించారు.

ముగింపు కార్యక్రమానికి సీఐ విష్ణువర్ధన్‌రెడ్డి, ఎస్‌ఐ రవిలు హాజరై చక్కని ప్రతిభకనబర్చిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుడు సూదిని జైపాల్‌రెడ్డితో కలిసి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనాధ్, సంగీత, నాజియా, పర్వతాలు, శారద తదితరులు ఉన్నారు.

చెంచుల జాతరకు సర్వం సిద్ధం

- నేడు భ్రమరాంబ, మల్లికార్జున స్వామి కల్యాణోత్సవానికి ఏర్పాట్లు పూర్తి

మన్ననూర్, మార్చి 7: అమ్రాబాద్ పులుల అభయారణ్యంలో వెలసిన భౌరాపూర్ భ్రమరాంబికా ఆలయం ఆవరణలో శుక్రవారం నిర్వహించే భ్రమరాంబికా మల్లికార్జున స్వామి వార్ల కల్యాణోత్సవానికి ఐటీడీఏ అధికారులు సర్వం సిద్ధం చేశారు. గత 10 ఏళ్లుగా మహా శివరాత్రి పర్వదినాన భౌరాపూర్‌లో చెంచుల సంస్కృతీ సాంప్రదాయాల నడుమ చెంచుల జాతరను నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై కల్యాణోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు.

కల్యాణోత్సవానికి మెట్టెలు, మాంగల్యం వితరణ

రంగారెడ్డి జిల్లా ఆమన్‌గల్లుకు చెందిన మాజీ ఎంపీటీసీ రూ.17వేలు వెచ్చించి భౌరాపూర్ భ్రమరాంబికా దేవికి మెట్టెలు, మాంగల్యాలను చేయించాడు. ఇట్టి మెట్టెలు మాంగల్యాలను మన్ననూరు ఎంపీటీసీ సభ్యుడు దాసరి శ్రీనివాసులు గురువారం మన్ననూరు ఐటీడీఏ కార్యాయలంలో ఏవో జాఫర్ హుసేన్‌కు అప్పగించారు. శుక్రవారం జరిగే కల్యాణోత్సవానికి ఇట్టి మెట్టెలు , మాంగల్యాలను తీసుకెళ్లనున్నట్లు జాఫర్ హుసేన్ తెలిపారు.

ఇసుక వాహనాల అడ్డగింత

ఉప్పునుంతల, మార్చి 7 : ప్రభుత్వం ప్రైవేట్ నిర్మాణాల కోసం ఇసుక అనుమతులు కొందరికి అనుమతులు ఇస్తూ మరి కొందిరిని అధికారులు ఇబ్బంది పెడుతున్నారని ఉప్పునుంతల గ్రామస్థులు ఆరోపిస్తూ గురువారం పోషమ్మ చౌరస్తాలో వందలాది ఇసుక టిప్పర్లు, ట్రాక్టర్లను అడ్డుకొని నిరసన చేపట్టారు. అదే విధంగా రాత్రీ పగలు తేడా లేకుండా దుందుభీ వాగు నుంచి మండల కేంద్రం మీదుగా వాహనాల రాకపోకలు చేస్తుండడంతో వాహనాల శబ్ధాలతో రహదారి పక్కనే ఉన్న ఇళ్లలో ప్రజలు రోజూ జాగరం చేయాల్సి వస్తుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి అక్రమ ఇసుక రవాణాకు అడ్డకట్ట వేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

మిగిలిన సీట్ల భర్తీపై విద్యార్థులకు అవగాహన

బిజినేపల్లి, మార్చి 7 : మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు మిగిలిన సీట్ల భర్తీపై ఆ పాఠశాల ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు గురువారం అవగాహన కల్పించారు. ప్రభుత్వం నిర్వహించే బీఎల్వీ సెట్ ప్రవేశ పరీక్ష దరఖాస్తు చేసుకొని పరీక్షకు హాజరై ఉత్తమ ఫలితాలు సాధించి సీటు సాధించాలని సూచించారు. గురుకుల పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా వసతి, నాణ్యమైన ఆహారం, బట్టలు, పుస్తకాలు ఇచ్చి కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. నిరుపేద విద్యార్థులు గురుకుల పాఠశాలలను సద్వినియోగం చేసుకొని ఉన్నత చదువులు చదివి జీవితంలో అనుకున్న లక్ష్యం నెరవేర్చుకోవాలని సూచించారు. బిజినేపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఆదేశాల మేరకు పాలెం, గుడ్లనర్వ, ఖానాపూర్ తదితర గ్రామాల్లో విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు మనిగిళ్ల ఆంజనేయు లు, ప్రేమ్ కుమార్, హుస్సేన్, రాజు, అశోక్ చారి తదితరులు ఉన్నారు.

కోతలు లేకుండా నిరంతర విద్యుత్

బిజినేపల్లి, మార్చి 7 : రాష్ట్ర ప్రభుత్వం కోతలు లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుందని అందుకు అనుగుణంగా విద్యుత్‌శాఖ పని చేస్తుందని నాగర్‌కర్నూల్ ఏడీఈ ఆదిశేషయ్య అన్నారు. మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్‌ను గురువారం ఆయన ఆకస్మిక తనిఖీ చేసి మాట్లాడారు. గతేడాది కంటే ఈ ఏడాది విద్యుత్ సమృద్ధిగా ఉందన్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకం గా చేపట్టిన 200 యూనిట్ల ఉచిత విద్యుత్ గృహజ్యోతి పథకానికి మండలంలో 4056 మంది అర్హులుగా గుర్తించమన్నారు. ఆయన వెంట బిజినేపల్లి విద్యుత్ శాఖ ఏఈ మహేష్, లైన్‌మన్‌లు ఉన్నారు.

భౌరమ్మ కల్యాణోత్సవానికి చెంచుల ప్రయాణం

దోమలపెంట, మార్చి 7: నల్లమల కొండలలో కొలువు దీరిన చెంచుల ఆరాధ్య దైవం భౌరమ్మ అమ్మవారి కల్యాణం శుక్రవారం భౌరాపూర్‌లో జరుగుతున్నందున ఐటీడీఏ ఆధ్వర్యంలో చెం చులకు ఉచితంగా బస్సు సౌకర్యం ఏర్పాటు చేశారు. గురువారం వటువర్లపల్లి, సార్లపల్లి, కుడిచింతలబావి గ్రామాల చెంచులు కల్యాణ ఉత్సవానికి వెళ్లారు. జాతరకు వచ్చే భక్తు లకు ప్రభుత్వం తరుపున భోజన ఏర్పాట్లు కూడా చేసినట్లు చెంచులు పేర్కొన్నారు.

ముమ్మరంగా ఓటరు లిస్టుల పరిశీలన

తాడూరు, మార్చి 7 : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో గురువారం ఓటరు లిస్టులకు సంబంధించి వచ్చిన దరఖాస్తులను జిల్లా కేంద్రం నుంచి వచ్చిన ప్రత్యేక బృందాలు ముమ్మరంగా పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ప్రమీల మాట్లాడుతూ మరికొద్ది రోజుల్లోనే ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనున్న నేపథ్యంలో తహసీల్దార్ కార్యాలయం నందు మిగతా పనులకు కొంత విరామం ఇచ్చి ఎన్నికలకు సంబంధించిన పనులు మాత్రమే ప్రత్యేక బృందాలతో త్వరితగతిన పూర్తి చేస్తున్నామన్నారు. అదేవిధంగా ధరణి పోర్టల్‌కు సంబంధించి ఆన్‌లైన్‌లో ఉన్న దరఖాస్తుల పరిశీలన సైతం కొనసాగిస్తున్నామన్నారు. డిప్యూటీ తహసీల్దార్ మహమ్మద్ అలీ, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

ఊర్కొండ: ప్రతీ ఒక్కరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని నేతాజీ యువజన సంఘం అధ్యక్షుడు అభిషేక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలకు ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. అదేవిధంగా మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో మహిళా దినోత్సవం పురస్కరించుకుని విద్యార్థులకు క్రీడా పోటీలను నిర్వహించారు. నేతాజీ సంఘం ఉపాధ్యక్షుడు శ్రీశైలం, కోశాధికారి శ్రీకాంత్, సోషల్ మీడియా కార్యదర్శులు చిరంజీవి, అరుణ్, క్రీడా కార్యదర్శులు వినయ్, రాకేష్, ప్రణీత్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

విత్తనశుద్ధి తప్పనిసరి

తిమ్మాజిపేట, మార్చి 7 : రైతులు విత్తనశుద్ధి తప్పనిసరిగా చేసుకోవాలని రావేఫ్ విద్యార్థినులు జయశ్రీ, శ్రీజ, అంకిత, సశ్రుతిలు సూచించారు. తిమ్మాజిపేట మండల పరిధిలోని ఆవంచలో విత్తనశుద్ధిపై ప్రాముఖ్యతను వివరిస్తూ రావేఫ్ విద్యార్థినులు అవగాహన కల్పించారు. నేల విత్తనం ద్వారా తొలిదశలో ఆశించే తెగుళ్లను అరికడుతుందన్నారు. భూమిలో ఉన్న మొక్కలు శిలీంద్రాల బారిన పడవన్నారు. పంటలపై పెట్టుబడులు తగ్గుతాయని రైతుకు అధిక దిగుబడులు వస్తాయని సూచించారు.

గాలికుంటు నివారణ టీకాలతో పశువులకు రోగనిరోధక శక్తి

పెద్దకొత్తపల్లి, మార్చి 7 : రైతులు పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేయించడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుందని మండల పశువైద్యాధికారి డాక్టర్ మధు అన్నారు. గురువారం మండల పరిధిలోని నక్కలపల్లి, నారాయణపల్లి గ్రామాల్లో 138గేదెలకు, 138పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేశారు. డాక్టర్ అశ్విని, కాంపౌండర్ శైలజా, వెంకటేశ్, పుల్లయ్య, వేమారెడ్డి, సలీం పాల్గొన్నారు.

● అమ్రాబాద్: మండల పరిధిలోని మాధవన్‌పల్లి గ్రామంలో గురువారం అమ్రాబాద్ పశువైద్యాధికారి డాక్టర్ అనిల్ ఆధ్వర్యంలో సామూహిక ఉచిత గాలికుంటు నివారణ చికిత్సలో భాగంగా పశవులకు టీకాలు వేశారు. 307 ఆవులకు, 67 గేదెలకు టీకాలు వేశారు. అదేవిధంగా మండల పరిధిలోని బీకే లక్ష్మాపురం తండా, వంగరోనిపల్లి, గ్రామాల్లో గొర్రెలు, మేకలకు నట్టల నివారణ పంపిణీ చేశారు. ప్రజా ప్రతినిధులు, పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

● వంగూరు: పశువులకు వచ్చే గాలికుంటు వ్యాధిపై రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల పశువైద్య అధికారి డాక్టర్ అజీత్‌చంద్ర అన్నారు. గురువారం మండలంలోని కోనాపూర్. వెల్మలపల్లి గ్రామాల్లో పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేశారు.

ఘనంగా మహిళా దినోత్సవం

పెద్దకొత్తపల్లి, మార్చి 7 : మండల కేంద్రమైన పెద్దకొత్తపల్లిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాలను మహిళలు ఎంఎంఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. అలాగే ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. తహసీల్దార్ యూసుఫ్‌అలీ, ఏపీఎం అరుణ, రెవెన్యూ సిబ్బంది, మండల మహిళా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

● బల్మూరు, మార్చి 7 : శ్రీఉమామహేశ్వరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల కొండనాగులలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కళాశాలలో పని చేస్తున్న మహిళా ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలియజేసి సన్మానించారు. సీనియర్ అధ్యాపకుడు వెంకటయ్య అధ్యక్షతన కళాశాల అధ్యాపకులు రూప్‌సింగ్, కొర్ర ఈశ్వర్‌లాల్ మాట్లాడారు. కళాశాల సీనియర్ అసిస్టెంట్ నరసింహారావు, మహిళా ఉద్యోగులు ముంతాజ్, గాయత్రి, ఫర్హానా, లలిత, చందు, బి.రేణుక, భోగరాజు నరసింహులు, బాలరాజు, డాక్టర్ కృష్ణగోపాల్, మల్లయ్య, కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

● తెలకపల్లి: ప్రభుత్వం నుంచి అందే సహాయ సహకారాలు మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కృష్ణయ్య అన్నారు. తెలకపల్లి మండల కేంద్రంలోని శ్రీశక్తి భవనంలో మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా ఘనంగా నిర్వహించారు. మండల మహిళా సమాఖ్య కార్యదర్శి అమృత, లలితమ్మ, ఏపీఎం నిరంజన్, ఏపీజీవీబీ బ్యాంక్ మేనేజర్ శ్రవణ్‌కుమార్, ఫీల్డ్ ఆఫీసర్ నరేష్, బ్యాంక్ ఆఫ్ బరోడా తెలకపల్లి మేనేజర్ రాజా, ఏపీవో మల్లేష్, సీసీలు సుజాత, నరసింహ, నిరంజన్, సుగుణయ్య వీవోఏలు అరుంధతి, విజయ, ఫరాత్, సుధా, నాగలక్ష్మీ, సైదమ్మ, ఉమా, రజిత, మల్లేష్, శ్వేత, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

డీసీఎల్ నేషనల్ అవార్డుకు ఎంపిక



బత్తిని శ్రీనిధి

పెంట్లవెల్లి, మార్చి 7 : దీపిక చిల్డ్రన్ లీగ్ నేషనల్ అవార్డులో జాతీయ స్థాయిలో నాగర్‌కర్నూల్ జిల్లా పెంట్లవెల్లి మండల కేంద్రానికి చెందిన బత్తిని శ్రీనిధి జాతీయ స్థాయిలో రెండవ ర్యాంకు సాధించినట్లు మేరీమాత పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోబీజోసెఫ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 10వ తేదీన జరిగిన డీసీఎల్ నేషనల్ అవార్డులో ఎంపికయ్యారని వారు పేర్కొన్నారు. ఈ పురస్కారానికి ఎంపికైన విద్యార్థులకు ఈ నెల 9న హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జరిగే కార్యక్రమంలో అవార్డులు, నగదు పురస్కారం ప్రదానం చేయనున్నట్లు వారు పేర్కొన్నారు. అబ్కారీ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరవనున్నట్లు వారు పేర్కొన్నారు.

సీపీఎస్ విధానం రద్దు చేయాలి

వంగూరు, మార్చి 7: రాబోయే పార్లమెంట్ ఎన్నికల కంటే ముందే ఉద్యోగులకు శాపంగా మారిన సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట కమిటీ సభ్యుడు చిన్నయ్య డిమాండ్ చేశారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. సీపీఎస్ రద్దు కోసం రెండు లక్షల సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయ కుటుంబాలు ఎదురు చూస్తున్నాయన్నారు. ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వం అంటూనే బీఆర్‌ఎస్ అధికారంలో ఉన్న పది సంవత్సరాలు సీపీఎస్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడకుండా మోసం చేసిందని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి రాబోయే పార్లమెంట్ ఎన్నికలలోపే పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు.